## అంగన్‌వాడీలకు అత్యధిక వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

2లో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

సోమవారం 29, ఆగష్టు 2022 | 16 పేజీలు


# దస్త్రం సిద్ధం

- సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం
- సెప్టెంబర్‌లో క్రమబద్ధీకరణ
- నెలరోజుల ఉత్కంఠకు తెరశేషాద్రికమిటీ నివేదిక
- రెవెన్యూ సహాయకులకు తీపి కబురు

2 లో..

**జనగామ ప్రభాతవార్త, ప్రతినిధి:** రెవిన్యూ వ్యవస్థలో కీలకంగా విధులు నిర్వహిస్తున్న (వి.ఆర్.ఏ) వారి పోరాటం ఎట్టకేలకు ఫలించింది. గత నెలరోజులు పైచిలుకు విధులు బహిష్కరించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రోడ్డున పడ్డారు. రెవెన్యూ వ్యవస్థ ఏర్పడక ముందునుండి బ్రిటీష్‌కాలం నుండి గ్రామాల్లో పనిచేస్తున్న షేక్‌సింధీలుగానే పిలువబడే విఆర్‌ఏలను గత ఏడాది అసెంబ్లీలో ముఖ్యమంత్రి క్రమబద్ధీకరిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆనాటి నుంచి నేటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నెలరోజులుగా ఈ చిరుద్యోగులు వీధినపడ్డారు. ప్రతి గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుగా సమాచారాన్ని అందించే వీరి పట్ల పాలకులు వ్యవహరిస్తున్న తీరు, చాలీచాలని జీతాలతో పాటు వెట్టిచాకిరీ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని చేసిన పోరాటాలకు ఎట్టకేలకు న్యాయం జరిగింది.





2 లో..

# విధిరాతతో రాజీపడని రాజయ్య

- తలవంచిన అంధత్వం
- ఆత్మవిశ్వాసానికి చెదిరిపోయిన చీకట్లు
- మెకానిక్ వృత్తికి అడ్డురాని అంధత్వం
- నిరాశ నిలువెల్లా వణికేలా ఓ అంధుని అద్భుతవిజయం

**భీమదేవరపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** అతని సంకల్పం ఎదుట విధి తలదించింది. అతని పట్టుదలతో చీకటి చెదిరిపోయింది. బతుకు జీవన పోరాటంలో ఓ అంధుడు సాధించిన విజయం అన్నీ ఉండి నిరాశ, నిస్పృహలతో కుంగిపోయే నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. నాటు వైద్యానికి చిరుప్రాయంలోనే రెండుకళ్లు కోల్పోయినా జీవితంలో వెలుగులు నింపుకున్న ఈ రాజయ్య రాజీలేని తత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. వినికిడి శక్తితోనే విద్యుత్ మోటార్లలో లోపాలు గమనిస్తూ మెకానిజంలో మేటిగా నిలుస్తున్న రాజయ్య జీవనపోరాటంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనమిది.

## పసిపాపను నడిరోడ్డుపై వదిలేసి వెళ్లిన కసాయితల్లి

- కనీతి ఉండటమే కారణమా..?
- హైదరాబాద్ తరలించిన చైల్డ్‌వెల్ఫేర్ అధికారులు

**రఘునాథపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త:** రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఫాతిమా చికెన్‌సెంటర్ సమీపంలో ఆదివారం నవజాత ఆడశిశువుని గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లిపోయారు. నవజాతి శిశువును గమనించిన స్థానికులు వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తకు సమాచారం అందించారు. 2వ పేజీలో...



## ఉద్యోగాల పేరుతో ప్రభుత్వ ఆసుపత్రిలో దోపిడి

- లక్షల్లో ఇచ్చినవారికే పోస్టింగులు

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** వైద్యారోగ్య శాఖ ఆదేశాల ప్రకారం ఇటీవల మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 145 సెక్యూరిటీ గార్డులతో పాటు ఇతర విభాగాలలో పనిచేయడం కోసం స్వీపర్ల నియామకాలు చేపట్టాలని గతంలో ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

2వ పేజీలో...



# విధిరాతతో రాజీపడని రాజయ్య

(మొదటి పేజీ తరువాయి..)

భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చెందిన చింతం మల్లయ్య, ఆగమ్మ దంపతులకు నలుగురు సంతానం. నాలుగవ సంతానం అయిన చింతం రాజయ్య తన ఊహ తెలియక ముందే తన మూడవ ఏట నాటు వైద్యం వలన కుడికన్ను పూర్తిగా శరీరం నుండి రాలిపోగా, ఎడమకన్ను పూర్తిగా చూపుకోల్పోయి అంధుడుగా మారి తల్లిదండ్రుల మీదనే ఆధారపడుతూ 12వ ఏట విద్యుత్ మోటార్లను మరమ్మతు చేయడం నేర్చుకున్నాడు. 52 సంవత్సరాల క్రితం గన్నవరం గ్రామానికి చెందిన దేవుడయ్య కరెంటు మోటార్ల మరమ్మతు కోసం మాణిక్యపురం రాగా అతని దగ్గర శిష్యరికం చేరి మోటార్ రిపేర్‌ని వినికిడి శబ్ధంతో గుర్తించి మోటార్‌లోని లోపాన్ని సరిచేయటంలో దిట్టగా మారాడు. మాణిక్యపూర్ గ్రామ పరిధిలోని నాలుగు గ్రామాల వ్యవసాయదారులు మోటార్ రిపేర్‌కి తన బావి దగ్గరికి తీసుకెళ్లి మరమ్మతు చేసేందుకు రాజన్న మీదనే ఆధారపడ్డారు. తను వయస్సులో ఉన్నప్పుడు 10 నుంచి 15 గోలల లోతులో ఉండే బావిలోని మోటార్లను మరమ్మతు చేసి నీటిలో పడిన మోటార్ సంబంధ వస్తువులను తీసుకొని రావడంలో అందెవేసిన చేయి కలిగిన వాడు అని ఇక్కడి ప్రాంత ప్రజలు గొప్పగా ఇప్పటి వరకు చెప్తున్నారు. వ్యవసాయ బావులు ఎంత లోతు ఉన్నా తాడు సహాయంతో లోపలికి దిగి మరమ్మతు చేస్తాని రాజన్న ధీమాగా చెబుతాడు. రాజన్న వయసు ప్రస్తుతం 62 సంవత్సరాలు ఇప్పటికీ నీరు ఉన్న ఆరుగోల వ్యవసాయ బావులు ఎంతలోతు ఉన్నా తాడు సహాయంతో లోపలికి దిగి



మరమ్మతు చేస్తానని రాజన్న ధీమాగా చెబుతాడు. రాజన్న వయస్సు ప్రస్తుతం 62 సంవత్సరాలు ఇప్పటికీ నీరు ఉన్న ఆరుగోల వ్యవసాయ బావిలో మరమ్మతు చేస్తానని, తన తల్లిదండ్రులను కోల్పోవడంతో తన ఇంటిలో తన వంట పనులతో పాటు సొంత పనులు చేసుకోవడం వలన పలువురిని ఆశ్చర్యపరుస్తున్నాడు.

# దస్త్రం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ ప్రభుత్వం తాజాగా విఆర్‌ఏల పట్ల కీలక నిర్ణయం తీసుకుంటూ సీఎం కేసీఆర్ కార్యాలయానికి దస్త్రం సిద్ధం చేసినట్లు సమాచారం. తాజాగా అందిన రిపోర్టు ప్రకారం విఆర్‌ఏలందరినీ సెప్టెంబర్ మొదటివారంలోగా క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తుంది. అర్హతలను పరిగణనలోకి తీసుకొని వీరందరినీ సర్దుబాటు చేయాలనే లక్ష్యంతో విధి విధానాలు, మార్గదర్శకాలను సైతం శేషాద్రి కమిటీ అప్పగించిన నివేదికలో పొందుపరిచినట్లు భావిస్తున్నారు. పదోతరగతి, ఆపైన విద్యార్హత ఉన్నవారికి మాత్రమే ఈ పదోన్నతి దక్కనునట్లు సమాచారం. రెండేళ్ల క్రితం విఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తామని చెప్పిన సర్కారు నేటికి కార్యరూపం దాల్చటంతో ఈ వ్యవహారంపై కదలిక మొదలైంది. ఈ మేరకు మండలాలవారీగా సీసీఎల్‌ఏ ప్రాథమిక సమాచారాన్ని సేకరించింది. క్రమబద్ధీకరణ ప్రకారం సీఎం కార్యాలయానికి అందిన దస్త్రాన్ని పరిశీలించిన అనంతరం విఆర్‌ఏలకు పేస్కేలు అమలుచేయనున్నారు. ఆ నాటి నుంచి నేటి వరకు కేవలం గౌరవ వేతనాలమీదనే ఆధారపడి జీవిస్తున్న వీఆర్‌ఏలకు ఇప్పటి వరకు వేతన వివరాలు ఖరారు కాలేదని రెవెన్యూశాఖ వర్గాలు స్పష్టం చేశాయి పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారికి మాత్రం ఈ దస్త్రం నివేదిక ద్వారా పే స్కేలు అందుకోనున్నాయి. 9వ తరగతి వరకు చదివిన వారికి మాత్రం పే స్కేలు వర్తింపజేయకుండా వారిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేయటానికి కసరత్తు జరుగుతోంది. వీరికి సైతం గౌరవ వేతనాన్ని పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. విద్యార్హత లేనివారిని ఈ నివేదికలో పేర్కొనబడలేని విధంగా పదోతరగతి చదివిన వారికి మాత్రమే వెంటనే పదోన్నతులు దక్కనున్నాయి. డైరెక్టర్ రిక్రూట్ మెంట్ కింద వీరిని ధరణీ ఆపరేటర్లుగా నియమించబోతున్నారు. మిగిలిన వారిని నీటిపారుదల శాఖలో భర్తీ చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. అర్హతలను పరిగణనలోకి తీసుకొని తహశీల్దార్ కార్యాలయంలో కూడా కొంతమంది విఆర్‌ఒలను సర్దుబాటు చేయవచ్చునే భావన శేషాద్రికమిటీ నివేదిక రూపొందించింది. ప్రభుత్వం మొండివైఖరి విడనాడి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించకముందే అర్హతలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల అసోసియేషన్ కమిటీ డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు మొత్తం అమలు అయ్యేవరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో సమ్మెలు చేయటం, డిమాండ్లు పరిష్కరించుకోవటం అనాదిగా వస్తున్న స్ఫూర్తిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విఆర్‌ఏలకు పే స్కేలు క్రమబద్ధీకరణకు పొంతన లేకుండా నివేదికలను తెప్పించుకొని తమ కు అన్యాయం చేస్తే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేస్తున్నారు.

# అంగన్‌వాడీలకు అత్యధిక వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి..)

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త**

అంగన్‌వాడీలకు అత్యధిక వేతనాలు అందిస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్, యూనియన్ హెల్పర్స్ పరకాల ప్రాజెక్టు మహాసభ సమావేశాలు జిల్లా అధ్యక్షురాలు రాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పి చైర్మన్ గండ్ర జ్యోతిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అంగన్‌వాడీలకు గత ఎనిమిదేళ్లలో మూడు సార్లు వేతనాలు పెంచామని తెలిపారు. దేశంలో అంగన్‌వాడీలకు అత్యధిక వేతనాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు. గత ఎనిమిదేళ్ల తమ పాలనలో అంగన్‌వాడిల మెరుగు కోసం అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంగన్‌వాడి టీచర్లకు ఇచ్చే వేతనాల్లో రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం తన వాటాగా ఇస్తుంటే... కేంద్రం పావులా వంతు మాత్రమే ఇస్తున్నదని మంత్రి తెలిపారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో





తమకుటుంబాలను కూడాపట్టించుకోకుండ అద్భుత సేవలు అందించినందుకు అంగన్‌వాడీ నిర్వాహకులకు కోవిడ్ వారియర్స్‌గా గుర్తించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ మార్గదర్శనంలో కేంద్రాన్ని స్వయంగా కోరామని తెలిపారు. అంగన్‌వాడీలను సీఎం కేసిఆర్ అన్నివిధాలుగా ఆదుకుంటున్నార తెలిపారు. అలాగే మారుమూల ప్రాంతాలప్రజల ఆరోగ్యంపైనా రాష్ట్ర ప్రభుత ం దృష్టి సారించిందని పోషకాహార లోపాన్ని అదిగమించేందుకు బలామృతంతో కూడిన పోషకాహార భోజనాన్ని అందిస్తున్నామని వెల్లడిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకో ్క అంగన్‌వాడి టీచర్‌కు నెలకు రూ.13600 ఇస్తే అందులో కేంద్రం కేవలం రూ.2400 ఇస్తుందంటే ఎంత శాతం వస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. కరోనా కాలంలో కష్టపడ్డ అంగన్‌వాడీలను ఆదుకోవాల్సిన బాధ్యతతమపై ఉందని సీఎం కేసిఆర్ 30 శాతం పీఆర్సీని వర్తింప జేశారని వివరించారు. సీఎం కేసిఆర్ ఇంటి పెద్ద కొడుకులా రూ.2016 పెన్షన్ ఇచ్చి గౌరవం పెంచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రూ.200 పెన్షన్ ఇచ్చేదని, కానీ సీఎం కేసిఆర్ వచ్చాక రూ.2016 పింఛన్లు అందిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదని, పేద ప్రజల సౌకర్యార్థం చాలా రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడం పనిగా కేంద్ర బిజెపి పని పెట్టుకుందన్నారు.

# పసిపాపను నడిరోడ్డుపై వదిలేసి వెళ్లిన కసాయితల్లి

(మొదటి పేజీ తరువాయి..)



అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్, బాలల పరిరక్షణ విభాగానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సూపర్‌వైజర్ ఐసీపీఎస్, చైల్డ్‌లైన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శిశువును రక్షించి పోలీసులకు, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీకి సమాచారం అందించారు. ఈసందర్భంగా వారి ఆదేశానుసారం మండలంలోని ప్రైమరీ హెల్త్‌సెంటర్‌లో ప్రైమరీ చెకప్ కోసం తీసుకెళ్లి అనంతరం అక్కడినుంచి జనగామ జిల్లాకేంద్రంలోని ఎంసీహెచ్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యులసలహాల మేరకు మెరుగైనవైద్యంకోసం హైదరాబాద్‌లోని నీలోఫర్‌కు ఐసీడీఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్‌లైన్ 1098అధికారులు బాలరక్షా వాహనంలో తరలించారు. ఈసందర్భంగా జిల్లాసంక్షేమ అధికారిని జయంతి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను చూసుకోలేని, పోషించలేని పరిస్థితుల్లో ఉంటే ఇలా చెత్తకుప్పల్లో, రోడ్లపైన పడేయకుండా బాలల పరిరక్షణ విభాగానికి గానీ 1098కు గానీ సమాచారం అందించడం వల్ల ఆ పాపను రక్షించి దత్తత ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. లేదా తల్లిదండ్రులుస్వయంగా బాలల పరిరక్షణ అధికారులకు పాపను అందచేయడం వల్ల ఆ పాప ఒక దత్తత ప్రక్రియకు ఆస్కారం ఉంటుందని, ఇలా ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, అలాగే పిల్లలు వద్దు అనుకున్నవారికోసం మాత శిశు సంరక్షణ కేంద్రాన్నికూడా పెట్టడం జరిగిందని తెలియచేశారు. కార్యక్రమంలోబాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, మెంబర్స్ కవిత, శ్రీలత, సూపర్‌వైజర్ సరస్వతి, ఐసీడీఎస్ సిబ్బంది ప్రణయ్, చైల్డ్‌లైన్ సిబ్బంది పద్మ, శేఖర్ పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో ప్రభుత్వ ఆసుపత్రిలో దోపిడి

(మొదటి పేజీ తరువాయి..)

దీనికి అనుగుణంగా ఒక ప్రైవేట్ సంస్థ టెండర్లు దక్కించుకొని ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది నియామకాలు చేపట్టే క్రమంలో కొంతమంది వ్యక్తులను నియమించుకొని వారి ద్వారా ఆసుపత్రిలో పని కావాలని కోరిన వారి నుండి సుమారు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ఒక్కొక్కరి వద్ద నుండి తీసుకొని ఆసుపత్రిలో పని కల్పిస్తున్నట్లు బాధితుల ద్వారా సమాచారం. ఇదిలా ఉండగా అసలు ప్రభుత్వం సిబ్బందికి ఇచ్చే జీతాలను ప్రతి నెల ఆ ప్రైవేట్ సంస్థకు నేరుగా చెల్లిస్తుంది. అయితే సంస్థ సిబ్బందికి చెల్లిస్తుంది. ఇదిలా ఉండగా సిబ్బందిని ఆసుపత్రిలో నియామకాలు చేసే సమయంలో ప్రకటనలు ఇచ్చి ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి సిబ్బంది ద్వారా వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తీసుకొని అర్హులైనవారికి ఆసుపత్రిలో పోస్టింగులు ఇవ్వాలి. కానీ ఇలా జరగకుండా ఆ ప్రైవేట్ సంస్థ నేరుగా కొంతమందిని ఆసుపత్రిలో ఏజెంట్లుగా నియమించుకొని ఎక్కువ డబ్బులు ఎవరిస్తే వారినే నియమించుకోవడం జరుగుతుంది. దీంతో అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ప్రజలు అంటున్నారు. దీనిపై ఆసుపత్రికి సంబంధించిన అధికారులకు తెలిసే ఉంటుంది. అయినా ఏ ఒక్క అధికారి కూడా నోరు మెదపకపోవడంపై పలు అనుమానాలకు దారి తీస్తుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సిబ్బంది నియామకాల పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని నిజమైన నిరుద్యోగులను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఉద్యోగాల పేరుతో డబ్బు వసూళ్లపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం**

**ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రైవేట్ సంస్థ ద్వారా సిబ్బందిని నియమించే క్రమంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితులు అధికారులకు ఫిర్యాదు చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతేకాకుండా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఆసుపత్రిలో ఎవరికి డబ్బులు ఇవ్వకుండా అర్హత కలిగినవారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.



# యువకుని హత్య విషయంలో కేసునమోదు

## మిల్స్ కాలని ఇన్స్ పెక్టర్ ముస్క శ్రీనివాస్



**వరంగల్ క్రైం ఆగస్టు 28 ప్రభాతవార్త:** వరంగల్ మిల్స్ కాలని పరిదిలో శనివారం జరిగిన వనం రాకేష్26, పై జరిగిన హత్య విషయంలో మృతని సోదరుడు వనం కార్తీక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు మిల్స్ కాలని ఇన్స్ పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వనం రాకేష్ స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పిఈటీగా ఉద్యోగం చేసేవాడని, శనివారం స్కూల్ నుండి వచ్చిన తర్వాత సాయంకాల సమయంలో తన స్నేహితుడు మరుపల్లి నిఖిల్ను కలవడానికి వెల్తున్నట్లుగా ఇంట్లో చెప్పి ఉర్సుగుట్ట జంక్షన్ వద్దకు వెల్లాడు. సుమారు రాత్రి పదకొండు గంటల సమయంలో రాకేశ్ అతని స్నేహితులు శ్రీనాథ్, వంశీ, గనిలతో మాట్లాడుతుండగా అదే సమయంలో కడిపికొండ నుండి భైక్పై ఇద్దరు వ్యక్తులు వచ్చి రాకేశ్ అతని స్నేహితులతో మాట్లాడుకునే పరిసర ప్రాంతంలో పక్కకు నిలిపి మూత్రం పోస్తుండగా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ లోపు మాటా మాటా పెరిగి స్నేహితులను పిలిపించుకునే సరికి కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ క్రమంలో రాకేశ్ గాయాల పాలయ్యాడు మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి స్తానకంగా ఉన్న శివ 108 సమాచారం ఇవ్వడంతో ఎంజీఎంకు తరలించారు. మార్గమద్యలో రాకేశ్ మృతి చెందాడని మిగతా ఇరువురికి చికిత్స అందిస్తున్నట్లు వైధ్యులు తెలిపారు. హత్యానేరం కింద కేసు నమోదు చేసకుని యాధ్రుచ్చికంగా జరిగిందా లేక కావాలని జరిగిందా అన్ని కోనాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# మాజీ ఎంపీపీ గట్టు శోభ భర్త రాజు మృతి

## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్ఘన్పూర్, ఆగస్టు28, ప్రభాతవార్త:** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎంపీపీ గట్టు శోభ భర్త, తెలంగాణ ఉద్యమకారుడు గట్టురాజు అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. ఈసందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య రాజు మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఎమ్మెల్యేతోపాటు జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తాటికొండ సురేష్కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, మాజీ మండల అధ్యక్షులు గట్టు రమేష్, జిల్లానాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, నాగరబోయిన యాదగిరి, జనగాం యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు మునిగెల రాజు తదిరతులు సంతాపం తెలిపారు.



# పోగొట్టుకున్న ల్యాబ్ ట్యాబ్ బ్యాగ్ అప్పగింత

## ఇంతెజార్ గంజ్ ఇన్స్ పెక్టర్ డి,మల్లేశ్ యాదవ్




**వరంగల్ క్రైం ఆగస్టు28 ప్రబాతవార్త:** సాఫ్ట్వేర్ ఉద్యోగి కిషోర్ పోగొట్టుకున్న ల్యాబ్ ట్యాబ్ బ్యాగ్ను తిరిగి బాదితునికి అప్పగించినట్లు ఇంతెజార్ గంజ్ ఇన్స్ పెక్టర్ డి,మల్లేశ్ యాదవ్ తెలిపారు. ఈ సనంధర్భంగా సీఐ మాట్లాడుతూ ఆదివారం హన్మకొండ బస్టాండ్ నుండి ఆటో ఎక్కి వరంగల్ చార్బౌలి లోని తన ఇంటి వద్ద దిగే క్రమంలో ఆటోలో తన రెండు ల్యాప్ట్యాప్లు ఉన్న బ్యాగ్ మరిచి పోయాడు. వెంటనే ఇంతెజార్ గంజ్ పోలీస్ స్టేషన్కు వచ్చి పిర్యాదు చేయగా స్థానికంగా ప్రజల బాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సీసీకెమెరాల సహాయంతో ఆటోను గుర్తించి లక్షా ఇరువైవేల విలువ చేసే ల్యాబ్ట్యాబ్స్ బ్యాగులను పోగోట్టుకున్న బాదితునికు తిరిగి అప్పగించినట్లు వివిరించారు. నగరంలోని కాలనీల్లో, కూడల్లో, వ్యాపార వాజ్య కేంద్రాల సంస్థల వద్ద సిసికెమురాలు ఏర్పాటు చేసుకుంటే చోరీల బయం ఉండదని అన్నిరకాలుగా అనుకూలంగా ఉంటుందని నగరవాసులను కోరారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**కురవి, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



ఉప్పరిగూడెం గ్రామంలో మనస్థాపంతో గడ్డి మందు తాగి వీరబోయిన వెంకన్న (44) ఆత్మ చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన వెంకన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆ బాధను తట్టుకోలేక గడ్డిమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారమందించారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు.

# మోదీ కుట్రలను ప్రతిఘటించండి

## సీపీఐ(ఎంఎల్)న్యూడెమెక్రసీ రాష్ట్రకార్యదర్శి గోవర్ధన్



**నయీంనగర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** బషీర్బాగ్ విద్యుత్ అమరవీరులు బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్లను స్మరిస్తూ 22ఏళ్ల అయినా సందర్భంగా నివాళి కార్యక్రమం కేయూ క్రాస్రోడ్డులో సీపీఐ(ఎంఎల్)న్యూడెమెక్రసీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా హాజరైన సీపీఐ ఎంఎల్ న్యూడెమెక్రసీ రాష్ట్ర కార యదర్శి సభ్యులు కె.గోవర్ధన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పంపిణీ చేసే ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించి పెట్టుబడిదారులకు అప్పచెప్పే సంస్కరణలను చట్టాలను ప్రజలంతా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని, దేశంలోని రైతులను మోసం చేస్తూ రైతు వ్యతిరేకంగా చట్టాలను తీసుకవచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని రైతులు మెడలు వంచి ఎలా రద్దుచేసుకున్నారో విద్యుత్ సంస్కరణలనుకూడా సంఘటితంగా రద్దుచేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమెక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, బండికోటేశ్వరరావు, ఎలకంటి రాజేందర్, ఇ.విజయ్ఖన్నా, వెంకట్రెడ్డి, పరశురాం, విష్ణు, రంజిత్, శ్రావణ్, అర్జున్, హరిబాబు పాల్గొన్నారు.

# గురుకులాల్లో భోజన వసతి అధ్వాన్నం

**కారేపల్లి, ఆగస్టు 28,ప్రభాతవార్త**

గురుకుల కళాశాలలో బోజన వసతి సక్రమంగా లేకపోవడం, విద్యార్థులకు మెస్చార్జీలు పెంచకుండా వారి జీవితాలతో ప్రబుత్వం ఆడుకుంటుందని పిడిఎస్యు జిల్లా అద్యక్షులు నామాల ఆజాద్, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎస్వి రాకేష్లు అన్నారు సింగరేణి మండలం గాంధీనగర్లో గల గిరిజన విద్యార్థుల గురుకుల కళాశాలను ఆదివారం వారు సందర్శించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమ ఒలకపోస్తుందని దుయ్యబట్టారు. విద్యార్థులకు నేటికి పూర్తిస్తాయిలో పాఠ్య,నోటు పుస్తకాలు పంపిణీ చేయలేకపోయిందన్నారు కనీసం పడుకోవడానికి డార్మేట్స్ కూడా లేకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ ్బందులు పడుతుంటే ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కూరగాయలు, ఇతర కాంట్రాక్టుల పరంగా నిర్వహణ అప్పగించటంతో కాంట్రాక్టర్ జేబులు నింపేదిగా నేడు గురుకులాలు మారాయన్నారు. గురుకుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.




# పీడీఎస్ బియ్యం పట్టివేత

**నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రం సమీపంలో పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఆరు గంటల సమయంలో బానోతు దేవేందర్, బానోతు గోపిచంద్, మాలోతు బాలు అను ముగ్గురు వ్యక్తులు పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొన్ని ఎక్కువ ధరకు విక్రయిస్తున్న విషయాన్ని తెలుసుక్ను పోలీసులు నిందితులతో పాటు టీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్తో పాటు ఆరు క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



**మరిపెడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:** అతివేగంగా లారీ వచ్చి వాహనాన్ని వెనుకనుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తానంచెర్ల శివారు మూలమర్రి తండ గ్రామ పంచాయితీ పరిధిలోని వాంకుడోతు తండాకు చెందిన ధర్మసోతు నాగు (30) తన ద్విచక్ర వాహనంపై వాంకుడోతు తండా నుండి మరిపెడ బంగ్లాకు వచ్చి నవీన్రావు అతిధి గృహానికి యుటర్న్ అవుతున్న క్రమంలో వరంగల్ నుండి ఖమ్మం వెళ్తున్న లారీ ఆ వాహనాన్ని వెనుక నుండి ఢీకొనడంతో నాగు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మరిపెడ జెడ్పీటీసి తేజావత్ శారద చెల్లెలు సుజాత భర్తగా గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఐనవోలు,ఆగస్టు28,ప్రభాతవార్త**

మండలంలోని పున్నేలు గ్రామంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై గుగులోతు వెంకన్న సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై ఆదివారం దాడి చేశారు.నిందితుల వద్ద నుండి రూ.7,250 నగదుతో పాటు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.ముగ్గురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రజాసంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్న కేంద్రప్రభుత్వం

**పాలకుర్తి, ఆగస్టు28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఎనిమిదేళ్ల మోదీపాలనలో దేశానికి అప్పులు తప్ప మిగిలింది ఏమీ లేదని ప్రజాసంపదను ప్రభుత్వరంగ సంస్థలను ఇష్టానుసారంగా కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గూడూరుగ్రామంలో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలన కార్పోరేట్లకు కాసుల పంట కురిపిస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలన్నీ అదానీ అంబానీవంటి బడా పారిశ్రామిక వేత్తలకుదోచి పెడుతున్నారన్నారు. కనీస అవసరాలు అయిన విద్య,వైద్యం,ఉపాధి గూడు భూమి పేదలకు ద్కడం లేదన్నారు. కార్యక్రమంలోసీపీఎం మండల కార్యదర్శి మాచర్లసారయ్య, నాయకులు సింగారపు రమేష్,సోమసత్యం, చందునాయక్, చిట్యాల సోమన్న, విజయేందర్, మాసంపల్లి నాగయ్య, సంపత్, ఇంద్రారెడ్డి, రాజు,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి బహిరంగ సభపై నిప్పులు చెరిగిన పొన్నం

**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:**

బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తెలంగాణకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు జవాబు చెప్పాలని, ప్రధాని నరేంద్రమోడికి, అమిత్‌షాకు నాటి నుండే తెలంగాణపై ప్రేమల లేదని, నేటి వరకు చిత్తశుద్ధి లేదని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్లమెంట్ సాక్షిగా ప్రధాని నరేంద్రమోడి, కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్‌షాలు తెలంగాణ రాష్ట్ర బిల్లు సందర్భంలో నేడు తెలంగాణకు చీకటి రోజని తల్లి మరణించింది. బిడ్డ బ్రతికిందని నాడు ఎద్దేవా చేసిన వీళ్లు బిజెపి తెలంగాణలో ఏదో ఎలుగబెడుతామని చెప్పడం విడ్డూరంగా ఉందని నిజంగా బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచి చట్టం చేసి ఉన్న రేల్వే కోట్ ఫ్యాక్టరీ విషయంలో మరియు రాష్ట్ర విభజన హామీలపై ఏనిమిదేండ్లు గడిచిన వీళ్ల చిత్తశుద్ది ఏమిటో వరంగల్ ప్రజలు, తెలంగాణ ప్రజలు ఆలోచించాల తెలియజేశారు. రేల్వే కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని రైల్వే మంత్రి పార్లమెంట్లో తెలియేసి వెంటనే మహారాష్ట్రాలో నూతన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పడం చేస్తూ తెలంగాణపై బిజెపి ప్రభుత్వానికి మోడి, అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ జెపి నడ్డాలకు ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభను చూసి మతిపోయి బిజెపి నాయకులు, బిజెపి కేంద్ర ప్రభుత్వం బంబేలెత్తి వరంగల్ నగరంలో రాహుల్‌గాంధీ సభ నిర్వహించి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి మైదానంలో సభ పెట్టాలని అక్కసుతో రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్ర వ్యాప్తంగా గొడవలకు అల్లర్లకు మతవిద్వేషాలకు పాల్పడుతూ వరంగల్ నగరంలో సభ పెట్టి జిల్లా ప్రజలకు ఎంత ఇబ్బందులకు గురిచేశారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాపం తాను ఏం మాట్లాడుతున్నాడో తనకే అర్థం కాని పరిస్థితి జగిత్యాల టూ వరంగల్ వరంగల్ టూ జగిత్యాల రహదారిని తనే తెచ్చాని అవగాహన లేని పలుకులు పలికాడని గతంలో ఇతనిలాగే



మాజీ పార్లమెంట్ సభ్యుడు కమలాపూర్‌లో గ్యాస్ కంపెని నేనే తెచ్చానని అబద్దపు ప్రకటనలు చేస్తే నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎంపిగా ఉన్న నేను జగిత్యాల నుండి వరంగల్‌కు జాతీయ రహదారిని తీసుకొచ్చిన విషయాన్ని కమలాపూర్‌లో గ్యాస్ కంపెనీ మంజూరి చేయించిన విషాన్ని పత్రికా సమావేశంలో ప్రజలకు వివరిస్తే తిరుగు జవాబు చెప్పలేని పరిస్థితి నేడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కూడా అంతే అవుతుందని అవగాహన రాహిత్యానికి ఇది నిదర్శనమన్నారు. దేశంలో రాష్ట్రంలో అధిక ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు నిత్యవసర సరుకుల విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో వీళ్లు చేసిన గొప్ప ఏదైనా ఉంది అంటే చెప్పుకోవాలి బిజెపి ప్రభుత్వం చేసిన గొప్ప పేద బడుగు బలహ్యాణ వర్గాలు,మైనార్టీలు, మహిళలు, దళితులపై దాడులు పెంచిన పెట్రోల్ డిజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు చిన్న పిల్లలు త్రాగే పాటు బ్రెడ్ తదితర వాటిపై జీఎస్టీ పేరుతో ప్రజలను దోచుకోవడమేనని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, టీపీసీసీ సభ్యులు ఈవీ శ్రీనివాసరావు, టీపీసీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, యాదవ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సంతాజీ, బీమ్ దేవరపల్లి, మండల అధ్యక్షులు ప్రకాష్, సోషల్‌మీడియా కన్వీనర్ విష్ణుదాసు వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆచార్య రామస్వామికి హానరరీ ఫెల్లో 2022



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

న్యూఢిల్లీలోని స్ప్రింజేర్ వారి హానరరి ఫెలో–2022గా విశ్రాంత బయోటెక్నాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్.రామస్వామి–సొసైటీ ఫర్ ప్లాంట్‌రీసెర్చ్ అండ్ వేజిటోస్ జర్నల్ ఆఫ్ ప్లాంట్ రిసెర్చ్ అండ్‌బయోటెక్నాలజీ వారు హానరరి ఫెలో 2022కోసం దేశవ్యాప్తంగా ఆరుగురిని ఎంపికచేయగా ఆచార్య రామస్వామి వారిలో ఒకరు. దక్షిణభారతదేశం నుంచి ఈఅవార్డును పొందిన ఒకే ఒక ఆచార్యులు. బయోటెక్నాలజీ రంగంలో చేసిన పరిశోధనకు గాను ఈ అవార్డు ఎంపిక కాబడ్డారు. ఈ అవార్డును ఆయన ఈనెల 25వ తేదీన ఢిల్లీ విశ్వవిద్యాలయ వేదికగాసంస్థ అధ్యక్షులు ఆచార్య భట్నాగర్, ఆచార్య మనోజ్ ఎన్‌సింగ్ చేతుల మీదుగా సర్టిఫికెట్, జ్ఞాపిక తీసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య తాటికొండరమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

# వైభవంగా మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



**పోచమ్మ మైదానం, ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కరీమాబాద్‌లో ఏర్పాటు చేసిన భగవాన్ గౌతమి బుద్ధ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ , దళితుల ఆశయాల కోసం పోరాడిన దళితరత్న బొమ్మల కట్టయ్య వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర ్యంలో ఏర్పాటు చేసినటువంటి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేతుల మీదుగా విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. అందరం ఐకమత్యంతో విజయసాలు సాధించాలని, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యంగం, అనినకులాలు మతాలకు అనుగుణంగా భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్, దళితుల ఆశయాల సాధనకు కృషిచేసిన మహనీయులు దళిత రత్న బొమ్మల కట్టయ్య విగ్రహాలను ఆవిష్కరించుకోవడం మనందరి అదృష్టమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, డివిజన్ల కార్పోరేటర్లు దిడ్డికుమారస్వామి, సురేష్‌కుమార్ జోషి, గందె కల్పన నవీన్, ఆకుతోట రామ తేజస్విని శిరీష్,కావటి కవిత రాజుయాదవ్, పల్లం పద్మ రవి,, ముష్క మల్ల అరుణ సుధాకర్, పోశాల పద్మ స్వామి, బాలిన సురేష్, వస్కుల బాబు, ఎండి.పుర్కాన్, బస్వరాజు శిరీష శ్రీమాన్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మహేందర్‌కు ఆదర్శ విద్యాసరస్వతి రాష్ట్రీయ పురస్కారం-2022



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

కేయూ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ వి.మహేందర్‌కు అహ్మదాబాద్‌లోని గ్లెసియర్ జర్నల్ రీసెర్చ్ ఫౌండేషన్, గ్లోబల్ మేనేజ్‌మెంట్ వారు ఆదర్శ విద్యాసరస్వతి రాష్ట్రీయ పురస్కారం 2022ను అందచేశారు. డాక్టర్ మహేందర్ విద్యార్థులకు చేసిన సేవలు వారికి అందించిన ప్రేరణ, విద్యాభివృద్ధిలో వారి కృషికి గాను ఈ పురస్కారంను పొందిన డాక్టర్ మహేందర్‌ను వీసీ ఆచార్య తాటికొండ రమేష్, ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య టి.శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.సదానందం అభినందించారు.

# మనిషిని నైతికంగా తీర్చిదిద్దే కలే విద్య

**శాయంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

ఆరె సంక్షేమ సంగం హన్మకొండ జిల్లా కమిటీ సూచనమేరకు ఆరె సంక్షేమ సంఘం శాయంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దుర్నాల రాజు అధ్యక్షతన మండల కేంద్రంలో వేడుకల మందిరంలో ఇటీవల ఎస్ఎస్‌సి, ఇంటర్ పూర్తిచేసిన ఆరెకుల విద్యార్థులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు హింగె శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్‌రావు, ఉపాధ్యక్షులు కొల్లూరి కండెరావు, ముఖ్యసలహాదారులు పేర్వాల లింగమూర్తి, కుడ్లే మనోహర్‌రావు, కుడ్లె సుధాకర్‌రావు, ఉస్నగిరి శ్రీకాంత్, రంపీస మనోహర్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇటుకాల పాపారావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల బాబురావు, గెండెకారిశ్రీనివాస్, బాషిపల్లి మోహన్‌రావు, కౌడగాని రవీందర్, మోటె మనోహర్‌రావు, మోటె కవిత, మార్కండేయ, కిరణ్,రాజు, సత్యనారాయణ, శ్రీరామ్, దిలీప్, రఘువీర్, జయప్రకాష్, వీరన్న పాల్గొన్నారు.



# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

**శాయంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



గణేష్‌నవరాత్రుల సందర్భంగా మండలపరిధిలోని గణపతి విగ్రహాల మండపాలలో ప్రతిష్ఠించుకునే మండప నిర్వాహకులు తప్పక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గణేష్ మండపాల నిర్వాహక కమిటీ సభ్యులు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ముందస్తు విద్యుత్, మైక్ అనుమతులు పొందాలని సూచించారు. ఆన్‌లైన్‌లో సూచించిన విధంగా దరఖాస్తులు చేసుకుంటే కావాల్సిన వివరాలు భర్తీచేయాలని పేర్కొన్నారు. నిమజ్జనం తేదీ నిమజ్జన కార్యక్రమాల్లో వాలంటీర్ల వివరాలను పొందుపరచాలని నిర్వాహక కమిటీ సభ్యులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోని పోలీసులకు సహకరించాలని సూచించారు.

# బీజేపీ, టీఆర్ఎస్ తోడు దొంగాట..

**యూత్‌కాంగ్రెస్ నాయకులు మారపెల్లి క్రాంతి కటయ్య**

**శాయంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ద్వేషపూరిత చర్యలకు పాల్పడుతున్న



గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ శాసనసభ్యత్వాన్ని రద్దుచేయాలని, యూత్‌కాంగ్రెస్ మండలనాయకులు మారంపెల్లి క్రాంతి కటయ్య డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం అన్నారు. భారతరాజ్యాంగం ప్రతీ పౌరుడికి తాను నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు కల్పించిందన్నారు. రాజ్యాంగంపై అవగాహన లేని రాజాసింగ్ ప్రజాప్రతినిధిగా అనర్హుడన్నారు. తెలంగాణలో మతవిద్వేషాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విగాతం కలిగించే రాజాసింగ్‌చర్యలు ఉన్నాయన్నారు. ఢిల్లీ లిక్కర్‌స్కాంలో కవిత ప్రమేయం ఉన్నట్లు ఆరోపిస్తున్న బీజేపీ నాయకులు వెంటనే విచారణ చేసి లిక్కర్ స్కాంతో సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెబుతున్న బీజేపీ అవినీతి చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. తెలంగాణ బంగారు తెలంగాణ కావాలంటే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.




# సమాఖ్య భవానాన్ని పూర్తి చేయాలి

నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త

మహిళల్లో పొదుపరి తనాన్నిఅలవర్చి వారిలో ఆర్థిక పరిపుష్టి సాధింపచేసే వారి స్వయం సహాయకులుగా తీర్చిదిద్దేందుకు ఓరుగల్లు మహాసమాఖ్య ఎంతగానో కృషి చేస్తుంది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలను మహిళాసంఘంలో చేర్పించి నిత్యం పొదుపులను చేసుకుకులా నిత్యం కృషి చేసేందుకు ఓరుగల్లు మహా సమాఖ్య ఓఎంఎస్ 2009వ సంవత్సరంలో ఏర్పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉత్తమ ప్రతిభ సాధించిన 11మండల సమాఖ్యలను ఒప్పించి వాటితో ఓరుగల్లు మహాసమాఖ్యను ఏర్పాటు చేశారు. ఈ సమాఖ్య ముఖ్య ఉద్దేశం ఏమిటంటే స్వయం సహాయక సంఘాల సభ్యులకు బుక్ కీపింగ్ నైపుణ్యాలను నేర్పించి వారికి అవసరమైన శిక్షణలు అందించి వారిని సిఆర్‌పిలుగా తీర్చిదిద్దుతుంది. సీనియర్ సిఆర్‌పిలు, ఎస్ఎల్ సీపీలు, రాష్ట్రస్థాయి కమ్యూనిటి ట్రేనర్స్, కమ్యూనిటి ఆడిటర్లుగా తీర్చిదిద్ది మనరాష్ట్రంలోని కొన్నిజిల్లాలతో పాటు బటి రాష్ట్రాల్లో మహిళా సాధికారత పేదరిక నిర్మూళనకు కృషి చేస్తుంది. ఓరుగల్లు మహా సమాఖ్యలో ఉన్న 11 మండలాల్లో గీసుగొండ, నెక్కొండ, నర్సంపేట, వర్ధన్నపేట రాయపర్తి, రఘునాథపల్లి, లింగాల గన్‌పూర్, వేలేరు, ధర్మసాగర్, ఐనవోలు, తొర్రూరులు ఉన్నాయి. ఈ సమాఖ్య కార్యకలాపాల నిర్వాహణ కోసం 2017లో ప్రస్తుతం హన్మకొండలో ఉన్న డిఆర్‌డిఎ కార్యాలయం సమీపంలో 37 గుంటల స్థలంలో భవన నిర్మాణం కోసం కేటాయించారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయగా పనులు మాత్రం స్లాబ్ లెవల్‌పూర్తయ్యాయి. నిధుల కొరత వలన ఈ భవన నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోయింది. దీంతో మహా సమాఖ్య కార్యకలాపాలు అద్దె భవనంలో అరకొర వసతులతో కొనసాగుతున్నాయి. ఈ సమాఖ్య పరిధిలో 385మంది కమ్యూనిటి రిసోర్స్ పర్సన్లు ఉన్నారు. శిక్షణలు, సమీక్షా సమావేశాలు, నిర్మాణం చేస్తారు. ప్రస్తుతం ఈ సమాఖ్యకు అధ్యక్షురాలుగా నర్సంపేట మండల సమాఖ్య అధ్యక్షురాలు అయిన మోటూరి శ్వేత కొనసాగుతున్నారు. మహిళా సమాఖ్య కార్యకలాపాలు ఎంతో విస్తృత్తంగా కొనసాగి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తుంది. 2015లో జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ న్యూడిల్లీ వారు జాతీయ స్థాయి స్వాతంత్ర్య సంస్థగా సమాఖ్యకు గుర్తింపు ఇచ్చారు.

ఇలాంటి మంచి ఉద్దేశంతో కొనసాగుతున్న ఓరుగల్లు మహా సమాఖ్య భవనాన్ని పూర్తి చేయడం కోసం సుమారు రూ.కోటి అవసరం ఉంటుంది. ఈ నిధులు మంజూరి చేయాలనిపాలకవర్గ మండలి సెర్ప్ సిఇవో, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలతో పాటు జిల్లా కల్టెక్టర్లను సైతం కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఎంతో ప్రగతి సాధిస్తున్న ఓరుగల్లు మహిళా భవన నిర్మాణానికి ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని మహిళా సమాఖ్య పాలకమండలి కోరుతుంది.





## అవార్డు అందుకున్న జన్ను శ్రీనివాస్

దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త




మండలంలోని చలపర్తి గ్రామానికి చెందిన జన్ను శ్రీనివాస్ సామాజిక సోషల్ సేవలు అందించినందుకు జాతీయ అవార్డు అందజేశారన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వరంగల్ పోచమ్మైదాన్ కెమిస్ట్రీ భవనంలో మథర్‌థెరిస్సా జయంతి సందర్భం సామాజిక సేవలను గుర్తించి జన్ను శ్రీనివాస్‌కు జాతీయ అవార్డును ఎస్ఎస్ఎస్ బీఎం సంస్థ ప్రెసిడెంట్ కొంగ అనిల్ ప్రశంస పత్రం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెరిపోతుల ప్రభాకర్, రవి, తడుగుల అజయ్, కే.ప్రణయ్‌దీప్‌లు ఉన్నారు.

## మథర్ థెరిస్సామహిళా సమాఖ్య పాలకమండలి ఎన్నిక




నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా భాగ్యలక్ష్మి నల్లబెల్లి మండల మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా శనిగరం గ్రామానికి చెందిన ఊట్కూరి భాగ్యలక్ష్మిని ఈసి పాలకవర్గం రెండోసారి ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కనకం అనూష, కోశాధికారి మిద్దెల రమ, ఉపాధ్యక్షురాలుగా భువణేశ్వరి, సహాయ కార్యదర్శిగా పద్మలను ఈసి పాలకవర్గం సూచించడంతో ఈ ఎనిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఏపిఎం సునిత పేర్కొన్నారు. ముందుగా మహాసభకు సంబందించిన ప్రగతి నివేదిక చదివిన అనంతరం డీఆర్‌డీవో ఏపిడి శ్రీనివాస్, డీపీఎం దయాకర్, సూచన మేరక ఈ ఎన్నికను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకమండలి అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి అధ ్యక్షురాలుగా అవకాశం కల్పించిన ఈసి పాలకవర్గానికి సహకరించిన వీవో సంఘాలకు ఆమె కృతజ్ఞతలు తెలుపడంతో పాటు మహిళా సమాఖ్య అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేసి వీవో సంఘాల అభివృద్ధికి అండగా ఎల్లవేళలా ఉంటామని ఆమె పేర్కొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు ఇవ్వాలి

దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త



ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయాలని ప్రైవేటు టీచర్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షుడు సింగనబోయిన శ్రీశైలం అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అంఖిత భావం క్రమశిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ కోసం అహర్నిషలు కృషిచేస్తున్నామన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు సర్వే పెల్లి రాధకృష్ణ పుట్టిరోజు సెప్టెంబర్ 5 సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఉత్తమ అవార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకే కాకుండా ప్రైవేటు ఉపాధ్యాయులకు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారి చొరవతో గుర్తింపు ఇవ్వాలన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఖానాపురం, ఆగస్టు 27, ప్రభాతవార్త

మండలంలోని బుదరావుపేట టిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి చెందిన పాకసోమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, టిఆర్ఎస్ కన్వీనర్ నాదినేని ఎల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ యాకుబ్‌పాషా వార్డు మెంబర్ సోమరపు రవి, పసునూరి వెంకన్న పంపిణి సంజీవరావు, డాక్టర్ కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

మహిళా సాధికారత ఆర్థికాభివృద్ధి కోసం నిరంతరంగా ప్రభుత్వంతో పాటు తాను ఎల్లళలా కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం మథర్‌థెరిస్సా మండల మహిళాసమాఖ్య13వ మహాసభ కార్యక్రమం సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరుగగా ముందుగా ఏపిఎం సునిత ప్రగతి నివేదికను వినిపించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న మహిళా సంక్షేమ పథకాలను నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి మహిళకు అందించి వారి సామాజిక ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. మహిళా సమాఖ్య ద్వారా రుణాలు పొందడం తిరిగి చెల్లించడం లాంటి లావేదేవీలు బ్యాకింగ్ కార్యాకలాపాలను పారదర్శకంగా పాటించి మంచి గుర్తింపును మహిళా సమఖ్యలు పొందిఉన్నాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు నియోజకవర్గంలోని కుటీర పరిశ్రల ఏర్పాటు చేసే విధంగా అనేక మంది మహిళలు ఉపాధిపొంది ఆర్థిక పురోగతిని సాధిస్తున్నారని ఈ విషయలో మహిళలు గర్వపడాలన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదిగి తన కుటుంబంతో పాటు ఇతర కుటుంబాలకు అవగాహన కల్పించే విధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, డీఆర్‌డీవో ఎపిడి శ్రీనివాస్, డీపీఎం దయాకర్, తహసీల్దార్ దూలం మంజుల, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను, జయరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళా సమాఖ్య పాలకకమండలి వివో సంఘం అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో ఆదివారం 13వ వార్షిక మహాసభ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాసాధికారత ఆర్థిక అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. మహిళలు ఒక నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చున్నారు. ప్రతి మహిళా పొదుపు చేయడం అలవర్చుఓవాలన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలను భలోపేతం చేసే విధంగా పాటుపడాలన్నారు. తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు. ఎక్కడ లేని విధంగా కేసిఆర్ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటున్నాడన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేటలో నిర్వహించిన ఆటల పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్; ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సమాఖ్య అధ్యక్షురాలు తాళ్లపెల్లి సాంబలక్ష్మి, ఎంపిటిసి మోర్తాల రాజు, సొసైటి చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, బట్టు పూడయ్య, ఊరటి మైపాల్‌రెడ్డి, ఏపిడి గొట్టె శ్రీనివాస్, డిపివో దయాకర్, ఏపిఎం రాజ్‌కుమార్, సర ్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, సిసిలు శ్రీలత, పద్మ, బాబు మహిళలు పాల్గొన్నారు.





# మత విద్వేశాలు రెచ్చగొడుతున్న బిజెపి

**రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం**
**బిజెపి, టిఆర్ఎస్‌లు దొందు దొందే**
**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**
**ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి**
**మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్**
**కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి**
**ములుగు ఎమ్మెల్యే సీతక్క**

*ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :*
మత విద్వేశాలు రెచ్చగొడుతున్న బిజెపి పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు పాటుపడాలని కోరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే రైతులకు సంక్షేమ పథకాలని, రైతులు రాజుగా ఉంటారని వారు తెలిపారు. గడిచిన 8 ఏళ్ల పాలనలో బిజెపి, టిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని వారు ఆవేదన చెందారు. నల్ల ధనం వెనక్కి తీసుకు వచ్చి పేద వాడి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానని అన్న మోడీ ఏంచేశాడని వారు ప్రశ్నించారు. సిఎం కేసిఆర్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలైన నిరుద్యోగ భృతి, రెండు పడకల ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య, పంట రుణమాఫీ ఏమైందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, ఏకకాలంలో రుణమాఫీ, ఉపాధి, ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, పోడు రైతులకు పట్టాలు ఇచ్చి ఆదుకుంటామని వారు వివరించారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ నామా కరంచంద్ గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, అనంత రెడ్డి, చిటమట రఘు, ఎండీ. అప్సర్ పాషా, జాడీ వెంకటేశ్వర్లు, జడ్పీ టీసీ పుల్సం పుష్పలత పాల్గొన్నారు.




## లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి

**15 గ్రామాలతో కొత్తమండల చేయాలి**
**బూర్గుపేట సర్పంచ్ చేడ సారంగపాణి**

*వెంకటాపూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త :*
పలిమెల, కన్నాయిగూడెం, గంగారం తరహాలో లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని బూర్గుపేట గ్రామసర్పంచ్ చేడ సారంగపాణి అన్నారు. మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 36వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టూ 15 గ్రామాలతో మండలంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలు, పాలన సౌలభ్యం కోసం, దూర భారం తగ్గించేందుకు, లోతట్టు గ్రామాల ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. ఈ దీక్షలో సాధన సమితి నాయకులు తండ రమేష్, అంతటి రాము, గట్టు శ్రీనివాస్, కారుపోతల యాదగిరి గౌడ్, జిముడ రాజు, కొండ నారాయణ, కారుపోతుల మల్లికార్జున్, పబ్బ లక్ష్మయ్య, గట్టు సాంబయ్య, రవి, చిన్నా, రవితేజ, శ్రీను, వినోద్ పాల్గొన్నారు.



## 35వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె

**న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి**
**ప్రధానకార్యదర్శి గాజుల కిషన్ ప్రసాద్**

*వెంకటాపూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త :*
వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 35 రోజులకు చేరింది. వెంకటాపూర్ మండల వీఆర్ఏల సంఘం ప్రధానకార్యదర్శి గాజుల కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలైన పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 55 ఏళ్ల తర్వాత రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 23 వేల మంది వీఆర్ఏలు సమ్మె చేస్తున్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వీఆర్ఏల ఉపాధ్యక్షులు కాసర్ల రాజయ్య, వెంకటాపూర్ మండల అధ్యక్షులు నక్క శశిధర్, ఉపాధ్యక్షులు తొగరి మురళి, కార్యదర్శి మతెన స్వప్న, సరిత, సునిత, కిషన్, శంకర్, కుమారస్వామి, భాస్కర్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌పై సీపీఐ నాయకుల దాడిని ఖండిస్తున్నాం

**ములుగు ఆదివాసీ సర్పంచ్‌ల పోరం జిల్లా అధ్యక్షులు**

*ఏటూర్‌నాగారం,ఆగస్టు 28, ప్రభాతవార్త :*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం,నర్సాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ వర్స శివ రామకృష్ణపై భద్రాచలం పట్టణంలోని పెట్రోల్ బంక్ వద్ద సీపీఐ పార్టీ నాయకులు చేసిన దాడిని ములుగు ఆదివాసీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు, ఏటూర్‌నాగారం సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ వర్స శివ రామకృష్ణ నర్సాపురం గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటి కప్పుడు ప్రజల సమస్యల పరిష్కార దిశగా, టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంటే ఓర్వ లేక ఆదివాసీ సర్పంచ్‌పై సీపీఐ నాయకులు దాడికి పాల్పడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. తక్షణమే శివరామకృష్ణపై దాడికి పాల్పడిన 9 మంది పై మరియు నర్సాపూర్ ఉప సర్పంచ్‌పై తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని ఈసం రాంమ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ములుగు వార్త

## ఎమ్మెల్యే సీతక్కను కలిసిన సీనియర్ మేట్‌లు

*ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :*



నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం సీనియర్ మేట్స్‌ను కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్కను మేట్‌లు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ములుగు మండలంలోని గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ మెట్స్ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయడంలో ఎంతగానో శ్రమిస్తున్నారని తెలిపారు. ములుగు మండలంలోని కొత్త గ్రామపంచాయతీలు 10 ఉండగా, వివిధ కారణాల వలన 4 ఫీల్డ్ అసిస్టెంటులు ఖాళీగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని వారు సీతక్కకు ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్స్ ధరావత్ విజేందర్, మహేష్ అశోక్, జగదీష్, భద్రయ్య, వెంకన్న, మహబూబ్ సింగ్, కుమార్, రాజు, విరాట్, హరీష్, వేణు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**ముదిరాజు సంఘం జిల్లా నాయకులు వెంకట మల్లయ్య**

*ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :*
ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ భూపాలపల్లి, ములుగు జిల్లాల అధ్యక్షులు శానబోయిన వెంకట మల్లయ్య ముదిరాజ్‌ను సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్, కోరే రవియాదవ్, పోలేపాక యాకయ్య, పెట్టెం మల్లికార్జున్ లు ముదిరాజ్ సంఘాల పెద్దలు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటమల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముదిరాజులు కీలకంగా ఉద్యమించారని, టిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచారని తెలిపారు. రాజ్యసభ సభ్యులుగా ఉన్న బండ ప్రకాశ్‌కు మంత్రి పదవి ఇస్తానని నమ్మబలికి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారని ఆయన అన్నారు. ముదిరాజులకు జనాభా దామాషా ప్రకారం మంత్రి పదవితో పాటు నామినేటెడ్ పదవులు కేటాయించి, ముదిరాజులకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పించాలని వెంకటమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.



# కవిత ఇంటిపై దాడిని ఖండించిన మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు



**జనగామ టౌన్, ఆగస్టు28, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడిని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున లింగయ్య ఖండించారు. ఆదివారం కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా జమున మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఇంటిమీద బీజేపీ కార్యకర్తలు చేసిన దాడి హేయమైన చర్య అని, కేసీఆర్ మీద కక్షసాధింపు ధోరణితో కావాలనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలలో ముఖ్యమంత్రికి వస్తున్న మద్దతును ఓర్వలేకనే ఈ దాడిచేశారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలకు చెందిన నేతలపై ఒక పద్ధతి ప్రకారం దాడులుచేయిస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కొంతకాలంగా బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విషయం అందరికి తెలిసిన విషయమేనని, కేసీఆర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనే లక్ష్యంతో కవితను లక్ష్యంగా చేసుకుని బదనాం చేస్తున్నారన్నారు. తెలంగాణ సమాజం మరి ముఖ్యంగా మహిళలు కవిత వెన్నంటే ఉన్నారని తెలిపారు. పరామర్శించిన వారిలో జనగామ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు జూకంటి లక్ష్మీ శ్రీశైలం, వాంకుడోతు అనిత, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, పాకరమ, గుర్రం భూలక్ష్మీ, మల్లిగారి చంద్రకళ, పేర్నె స్వరూప, బండపద్మ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు పానుగంటి రాహేళ, జాగృతి నాయకులు అనంతుల ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ రాత పరీక్ష

**భూపాలపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్ష సజావుగా ముగిసింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రాత పరీక్ష నిర్వహించగా జిల్లాలోని 17 పరీక్షా కేంద్రాలను ఎస్పీ సురేందర్‌రెడ్డి స్వయంగా పర్యవేక్షించి పోలీస్ అధికారుల నుండి ఎప్పటి కప్పుడు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పకడ్బందిగా పరీక్షలు నిర్వహించిన ప్రిలిమినరీ రాత పరీక్ష పోలీస్ నోడల్ అధికారి అడిషినల్ ఎస్పీ శ్రీనివాసులు, రీజినల్ కో ఆర్డినేటర్ ఎంఎస్ మూర్తి, సీఐ సిహెచ్ రాజిరెడ్డి పాల్గొన్నారు.





## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం : ఆరూరి



**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:** తెలంగాణలో పేద ప్రజల సంక్షేమం కోసం పూర్తి భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తి మండలానికి చెందిన 41 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు 41లక్షలనాలు వేల 756 రూపాయల విలువగల చెక్కులను, 58 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 20లక్షల 46వేల 500 రూపాయల విలువగల చెక్కులను హసన్‌పర్తి ఎంపిడివో కార్యాలయంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈపథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగ నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారకర్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీణ వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కిందచికిత్సకు తగిన ఆర్థిక సాయం బాదితులకు అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే నెంబర్‌వన్ తెలంగాణ రాష్ట్రం

### ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**జఫర్‌గడ్, ఆగస్టు28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏపథకంలోనైనా నెంబర్‌వన్ రాష్ట్రంగా ఉననదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఆదివారం జఫర్‌గడ్ మండలంలోని 1052మంది పెన్షన్ దారులకు కార్డులను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేరాజయ్య మాట్లాడుతూ రాష్ట్రాలలో 46లక్షల మందికి వివిధ రకాలైన ఆసరా పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోని వృద్ధాప్య పెన్షన్లు ఇచ్చే వయోపరిమితిని 57సంవత్సరాలకు తగ్గించి 57సంవత్సరాలు పైబడిన వారందరికి వృద్ధాప్య పెన్షన్లు ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో ప్రకటించిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల కొత్తపెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, రానివారు ఎవరునాన కూడా తిరిగి దరఖాస్తు చేసుకుంటే అలాంటి వారికి తప్పక ఆసరా పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆసరా పెన్షన్ మంజూరు ప్రక్రియ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ఇప్పుడు రానంతమాత్రాన ఎవరు బాధపడకూడదని, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఆసరాపెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజారి రాజు, వైస్ ఎంపీపీకనకయ్య, ఎంపీటీసీలు రజిత, స్రవంతి, సర్పంచ్‌లు వెంకట నరసింగరావు, అశోక్, ఇల్లందుకుమార్, నీరజారెడ్డి, పొన్నాల జ్యోతి, రైతు కోఆర్డినేటర్ శంకర్, మార్కెట్ డైరెక్టర్ రాజు, వరుణ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

## ప్రదీప్‌రావుపై పోలీసుల అత్యుత్సాహం

**నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త**



బిజెపి పార్టీలో చేరిన ఆదిలోనే ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు వరంగల్ పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. వరంగల్ ఏసీపీ ప్రవర్తించిన తీరు సరైన పద్ధతి కాదని నెక్కొండ మాజీ ఎంపిపి బిజెపి నాయకులు గటిక అజయ్‌కుమార్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం హన్మకొండలో జరిగిన బిజెపి పార్టీ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తన అనుచరులతో సభ ప్రాంగణానికి కలిసి వస్తున్న క్రమంలో వరంగల్ ఏసీపీ ప్రదీప్‌రావు పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగతంగా పోలీసులు దాడి చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఒక్క వైపు తెరాస నాయకులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్, ఇతర పార్టీ నాయకులకు మాత్రం ఫ్రెండ్లీ పోలీసింగ్ వర్తించదని ఆయన ధ్వజం ఎత్తారు. ఇప్పటికైనా ఏసీపీ బేషరతుగా వరంగల్ ప్రదీప్‌రావుకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆస్ట్రేలియాలో మంత్రిరోజాను మర్యాదపూర్వకంగా కలిసిన చింతల శ్రీనివాస్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** వైఎస్ఆర్‌సీపీ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో ఏపీ పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి ఆర్కె రోజాకు అభినందన సభ ఏర్పాటు చేశారు. మెల్టన్ హైవే బోని బ్రూక్ మెల్బోర్న్ వీఐసీ లోని రౌండ్‌రాక్ రిసెప్షన్‌లో జరిగిన కార్యక్రమానికి రోజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ రోజాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజశ్రీ, విజేత, సతీష్‌పతి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి

**రఘునాథపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త:** రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామాన్ని మండలకేంద్రంగా ఏర్పాటు చేయాలని 15గ్రామాల సర్పంచ్‌లు ముక్తకంఠంతో తెలిపారు. ఆదివారం ఖిలాషాపురం గ్రామంలో 15గ్రామాల సర్పంచ్‌లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ఖిలాషాపురం గ్రామ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఖిలాషాపురం గ్రామాన్ని మండలకేంద్రంగా ఏర్పాటు చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో అన్ని గ్రామాల ప్రజలను కలుపుకుని ఉద్యమిద్దామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్నికులసంఘాల నాయకులు, యువకులు, విద్యార్థులను, ఉద్యోగస్తులను కలుపుకుని గ్రామాలకు వెళ్లి ఖిలాషాపురం మండల ఏర్పాటు ఆవశ్యకతను అందరికి తెలిపి ఉద్యమంలో భాగస్వాములను చేసి మండలం సాధించుకుందామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బక్క యాదగిరి, ఉత్తెపు ఉమారాణి, గడ్డమీది సంధ్య, రమేష్‌నాయక్, సక్రునాయక్, బన్సూరియా, జైతురం,వైస్ఎంపీపీ రంగమ్మ బిక్కునాయక్, ఎంపీటీసీ అల్లిబిల్లి క్రిష్ణ, ఇతర గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీ హాస్టల్ నిర్వహనలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు

**..అదనపు కలెక్టర్ శ్రీవత్సవకోట రెవెన్యూ విభాగం**

వరంగల్ కలెక్టరేట్ ఆగష్టు 28 ప్రభాతవార్త: ఎస్సీ,ఎస్టీ బాల బాలికల హాస్టల్ నిర్వహనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ శ్రీవత్స వకోట తెలిపారు. ఆదివారం వర్ధన్నపేట లోని ఎస్సీ బాలుర హాస్టల్లో సంబందిత అదికారులతో కలిసి సంధర్శించి విధ్యార్తులతో మాటా డి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం విధ్యార్తులు బోజనం చేసేక్రమంలో పిల్లలతో పాటు కూర్చుని కబుర్లు చెబుతూ సరదాగా కొంత సమయాన్ని పిల్లలతో గడిపారు. అనంతరం అదనపు కలుక్టర్ మాట్లాడుతూ విధ్యార్తులకు అందించాల్సి న దినసరి ఆహార నియమాల్లో తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ఆహారపు అల వాట్లతో పాటు నిత్యకృత్యాలు అలవాటు చేయించాలని, కరోన భరిల్లకుండా తగుజాగ్రత్తలు నేర్పించాలని అన్నారు. సీజనల్ వ్యాదులు రాకుండా హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని. సంబందిత శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. హాస్టల్ ప్రాంగణంలో హరితహారం నిర్వహించాలని అందుకు అవసరం అయ్యే మొక్కలను అందించాలని వరంగల్ మున్సి పల్ కమీషనర్తో మాట్లాడినట్లు తెలిపారు. హాస్టల్లో, పరిసర ప్రాంగణంలో మొక్కలు నాటించాలని ఉద్యానవనంలా మొక్కలు పురిగేలా హాస్టల్ నిర్వాహకలు కృషి చేయాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని విధ్యార్తుల ఆరోగ్యం పట్ల వైద్యుల సలబహాలు తీసుకొని అవసరమైన వైధ్యం అందించాలని ఆదేశించారు. విధ్యార్ధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సీసీ కెమెరాలు అందుబాటులో ఎండేలా చూసుకోవాలని నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.





## ప్రశాంతంగా ముగిసిన కానిస్టుబుల్ ప్రిలిమినరీ రాత పరిక్ష

**..పరీక్షా కేంద్రాలను సంధర్శించిన పోలీస్ కమీషనర్**

వరంగల్ క్రైం ఆగష్టు28 ప్రభాతవార్త: వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిదిలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాతపరీక్ష శ్రాంతంగా ముగిసిందని వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి తెలిపారు. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఉదయం 10గంటలకు ప్రారంభం అయిన పరీక్ష మధ్యహ్నాం వంటి గంటకు ముగిసిందని హన్మకొండ, జనగాం, వరంగల్ లో రాత పరీక్ష నిర్వహించినట్లు, ఎలాంటి ఆటంకాలు జరగకుండా పరీక్ష ముగిసిందని అన్నారు. కమీషనరేట్ పరిదిలో మొత్తం 52970 మంది అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయడం జరిగందని, 49202 మంది అభ్యర్ధులు హాజరయ్యారని తెలిపారు. వరంగల్ జిల్లాలో 12568 మంది, హన్మకొండలో 30492 మంది, జనగామలో 6142 మంది విధ్యార్ధులు హాజరై పరీక్ష రాసినట్లు వివరించారు. కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి సహాకరించిన పోలీస్ సిబ్బందికి, పరీక్షా కేంద్రాల నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.



## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు

**-స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

**గర్మిళ్లపల్లి,వెంకటాపురంలో ఆసరా పెన్షన్ల కార్డుల పంపిణీ**

**టిఆర్ఎస్‌లో చేరికలు...**

ఐనవోలు,ఆగస్టు28,ప్రభాతవార్త టిఆర్ఎస్ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్లన్లు మంజూరు చేస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని గ ర్మిళ్లపల్లి,వెంకటాపురం గ్రామాల లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమె ్మలే ్య రాజయ్య హాజరై 296 మంది లబ్దిదారులకు పెన్షన్ల కార్డులను పంపిణీ చేశారు.అనంతరం ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు గండి మల్లిక రమేష్,గోకే రేణుక శ్రీనివాస్‌ల అధ్యక్షతన వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో వృద్దాప్య పెన్షన్లు ఇచ్చే వయోపరిమితిని 57 సంవత్స రాలకు తగి ్గంచి అర్హత కలిగిన ప్రతి లబ్దిదారులందరికీ పెన్షన్లు అందించబోతున్న మనసున్న మహారాజు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.అనంతరం వివిధ పార్టీల నుండి పలువురు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు.చేరిన వారికి ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు బీరం మౌనిక దేవేందర్,పిండి మాధవి,ఎంపీడీవో వెంకటరమణ, అధికారులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ధ్యాన్‌చంద్ జీవితం స్పూర్తిదాయకం

**-ఏకశిల విద్య సంస్దల చైర్మన్ తిరుపతిరెడ్డి**

**-ఏకశిలలో జాతీయ క్రీడా దినోత్సవ సంబరాలు**

**-క్రీడా పరికరాలతో వినూత్నంగా స్పోర్ట్స్..డేగా ప్రదర్శన**

ఐనవోలు,ఆగస్టు28,ప్రభాతవార్త హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ గొప్ప క్రీడాకారుడని ఆయన జీవితం ఎందరికో సూర్ఫిదాయకమని ఏకశిల విద్య సంస్దల చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని పున్నేలు క్రాస్ రోడ్డు సమీపంలో గల ఏకశీల ఇ-టెక్నో పాఠశాలలో భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని వివిధ క్రీడా పరికరాలతో వినూత్నంగా జాతీయ క్రీడా దినోత్స వాన్ని ఘనంగా జరిపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఏకశిల విద్య సంస్దల చైర్మన్ తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ ఒలంపిక్స్‌లో బంగారు పతకాలు సాధించి ఎంతో మంది క్రీడాకా రులకు స్పూర్తిని కలిగించారన్నారు.అనంతరం ఆటల పోటీలు నిర్వహి ంచి గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఏకశిల వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ ్,పిఈటిలు నరేష్,రవిందర్,సాయి కృష్ణ,రజినికర్, అనిత,ఉపాధ్యాయులుఅమర్‌నాధ్ అరుణ ్కుమార్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ వార్త

## హైవేరోడ్డు .... హస్తవ్యస్తం

**-మొండ్యాల తోగు వద్ద ప్రమాదకరంగా గుంతలు**

**-ఇసుక లారీలు దిగబడితే అడవిలో వాహనాలు ఆగాల్సిందే ..**

**-తాత్కాలిక మరమ్మత్తు పనులతో సరిపెడుతున్న వైనం**

**-సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడమే**

**-ఏజెన్సీ ప్రజలకు అడవిలో తప్పని రవాణా కష్టాలు**

**-జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవోలు**

**ఈ రోడ్డు నుండే వెళ్తారు కానీ పట్టింపేది ..?**

తాడ్వాయి, ప్రభాతవార్త : నిత్యం ప్రయాణికుల వాహానాలతో రద్దీగా ఉంటున్న తాడ్వాయి - పసర మధ్యగల హైవేరోడ్డుపై గుంతలు పడి హస్తవ్యస్తంగా మారింది. తాడ్వాయికి కూతవేటు దూరంలోని మొండ్యాలతోగు వద్ద రోడ్డు ఇరుకుగా ఉంది. ఓవర్‌లోడ్డుతో ఇసుక లారీలు, వందలాదిగా నిత్యం రవాణా చేస్తున్నాయి. గోదావరిలోని ఇసుక క్వారీల నుండి ఇసుక మిషన్‌లతో తోడి ఒడ్డున పోయిస్తున్నారు. ఇసుకను తరలిస్తున్న లారీలు మంగపేట, ఏటూరునాగారం క్రాస్‌రోడ్డు మీదుగా చిన్నబోయిన పల్లి నుండి తాడ్వాయి - పసర మీదుగా హన్మకొండ, హైద్రాబాద్‌కు వెళ్తున్నాయి. అధిక లోడుతో లారీలు ప్రతి రోజు 500 నుండి 1000 దాకా వెళ్తున్నాయి. దీంతో మొండ్యాల తోగు వద్ద రోడ్డు అంతా పాడయ్యి గుంతలు పడ్డాయి. అక్కడక్కడ పర్లాంగ దూరంలో గుంతలు పడి ఆర్టీసీ బస్సులు, ఆటోలు, బైకులు నడపలేకుండా ప్రమాదకరంగా మారింది. వర్షాలు కురిస్తే చాలు ఆగుంతల్లో నీరు నిలిచి లారీలు దిగబడుతున్నాయి.

**-ఏజెన్సీ ప్రజలకు అడవిలో తప్పని రవాణా కష్టాలు**

---

ఏజెన్సీ గ్రామాలకు చెందిన ప్రజలకు అడవిలో రవాణా కష్టాలు తప్పడం లేదంటున్నారు.ఇసుక లారీల వలన గుంతలు పడి లారీలు దిగబడితే ఆ వాహనాన్ని తీసేదాక అడవిలో నిలిచిపోవడమే అవుతుంది. తాడ్వాయి నుండి పసర మధ్యలో ఈ సంఘటన తరుచూ జరుగుతుంది. రాత్రి సమయాల్లో వాహనాలు అక్కడికి రాగానే ఇసుక లారీలు దిగబడి ఉంటున్నారు. వాహనాలు ఎటు వెళ్ళలేని పరిస్థితి నెలకొంటుంది. ఆకలితో అలమటించిపోయి తాగేందుకు మంచినీళ్ళు కూడా దొరకని పరిస్థితి ఉంటుంది. రవాణా కష్టాలు హైవే రోడ్డుపై తప్పదంటున్నారు. సంబంధిత శాఖ అదికారులు తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. ట్రాక్టర్లతో మొరం పోయించి, గుంతల్లో రాళ్ళు వేయించి సరిపెడుతున్నారు.

**-జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవోలు ఈ సమస్యపై పట్టింపేది ..?**

---

జిల్లా పాలన అధికారులు కూడా ఈ రోడ్డు వెంబడి ప్రయాణిస్తుంటారు. తాడ్వాయి సమీపంలోని రోడ్డుపై గుంతలు పడి ఇసుక లారీలు దిగబడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్, ఐటిడిఏ పీవో దృష్టి పెట్టకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. నిర్లక్ష్యభోగంగా చూడడమే తప్ప పట్టించుకునే దాఖలాలు లేవంటున్నారు. ఇప్పటికైనా దృష్టి పెట్టి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.










# అర్హులందరికి పెన్షన్లు అందిస్తాం

## ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



**బచ్చన్నపేట, ఆగస్టు28, ప్రభాతవార్త:**
కేంద్ర పెద్దలు దొంగలకుమద్దతిచ్చి దేశాన్ని చాటిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి విరుచుకపడ్డారు. ఆదివారం బచ్చన్నపేట శ్రీనిధి గార్డెన్‌లో కొత్తగా వచ్చిన పెన్షన్ల కార్డులను పంపిణీచేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మిషన్ కాకతీయ, మిషన్‌భగీరథ లాంటి పథకాలను మెచ్చుకుని నీతి అయోగ్ ప్రతినిధులు నిధులు ఇవ్వాలని సిఫార్సు చేసినప్పటికీ కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. బీజేపీ నేత బండిసంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రతో ఒరిగిందేమిటో చెప్పాలన్నారు. ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా పనికిమాలిన మాటలు మాట్లాడాడని, ఉద్రిక్తతలను పెంచి పోషించడం వారినైజామన్నారు. తెలంగాణ వద్ద పన్నుల రూపంలో తీసుకున్న డబ్బులను తిరిగి ఇస్తే బ్రహ్మాండమైన అభివృద్ధి చేసి చూపుతామన్నారు. ఇక్కడి సొమ్మును గుజారత్ తదితర రాష్ట్రాలకు తరలిస్తు వివక్ష చూపుతున్నారన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ య్య, పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, తెరాస అధ్యక్షులు చంద్రారెడ్డి, సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ అనిల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమ్మేళనం.. సమాజసేవకు అంకితమవుదాం



**జనగామ, ఆగస్టు28, ప్రభాతవార్త:**
జనగామలోని వ్యాస కోఆపరేటివ్ జూనియర్ కాలేజీలో (1988-90) ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జనగామలో ఓ వేడుకల మందిరంలో కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమానికి వదిరే బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా సమ్మేళనంలో ముప్పైరెండేళ్ల క్రితం కాలేజీలో చదివిన విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో వ్యాసగురుకుల కాలేజీలోనేర్చుకున్న క్రమశిక్షణ విలువలు జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడిందని పలువురు విద్యార్థులు చెప్పారు. వివిధ రంగాలలోస్థిరపడిన విద్యార్థులు సమాజానికి తాము అందిస్తున్న సేవలను పేర్కొన్నారు.

సమాజం నుంచి పొందిన జ్ఞానాన్ని తిరిగి మళ్లీ అందించాలని కోరారు. ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేస్తున్న తమ సేవలను చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ అయోధ్యరెడ్డి, డాక్టర్ మల్లికార్జున్, విరసం నాయకుడు కోడం కుమారస్వామి, పోకల వేణుగోపాల్, నాగులరాజు, పాము మోహన్,ధనరాజ్‌గౌడ్, మోర్తాలప్రభాకర్, శ్రీధర్,శ్రీనివాస్, జితేందర్‌రెడ్డి, నర్సి రెడ్డి,కోటగీత, పద్మజ, వసుంధర, స్వరూప, రాంచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాతపరీక్ష

**జనగామ, ఆగస్టు28, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలో పోలీస్‌కానిస్టేబుళ్ల ఎంపిక కోసం ఆదివారం నిర్వహించిన ప్రలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు జనగామ జిల్లాలో నిర్వహించిన పరీక్షకు ఒక గంట ముందుగానే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించారు. కాగా, జనగామ జిల్లాలో 6142మంది అభ్యర్థులుపరీక్షకు హాజరైనట్లుగా వరంగల్‌సీపీ తరుణ్‌జోషి వెల్లడించారు. ఉదయం పదిగంటలకు ప్రారంభమైన పోలీస్‌కానిస్టేబుల్ ప్రిలిమనరీ రాతపరీక్షా జరుగుతున్న పలు పరీక్షా కేంద్రాలవద్దపోలీస్‌బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించడంతోపాటు అభ్యర్థులు పరీక్ష రాస్తున్న గదులను పోలీస్ అధికారులు పరిశీలించారు.



# పేదల జీవితాలకు భరోసా ఆసరా పెన్షన్లు



**పాలకుర్తి, ఆగస్టు28, ప్రభాతవార్త:**
పేదల జీవితాలకు భరోసాగా ఆసరా పెన్షన్లు ఉపయోగపడుతాయని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఈరవెన్ను, తొర్రూరు, లక్ష్మీనారాయణపురం, గూడూరు, గోపాలపురం, నర్సింగాపురం, కోతులబాద్, అయ్యంగారిపల్లి, దుబ్బతండా(ఎస్) పలు గ్రామాలలో ఆసరా పెన్షన్లు మంజూరుపత్రాలు కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆత్మగౌరవాన్ని కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకాన్ని అమలు చేసిందన్నారు. నియోజకవర్గంలోని అత్యధికపెన్షన్లు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి దయాకర్‌రావు మంజూరు చేయించారని అన్నారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసరావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మదార్, ఎండి.మదార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కురాంబాబు, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ముస్కు నిర్మల, చంద్రబాబు, నాయిని మల్లారెడ్డి, మల్యాల సరితపర్శరాములు, కొంరయ్య, రజిత, శ్రీనివాస్, యాదమ్మ, ఎంపీటీసీలు యాదగిరి, రాజేశ్వరి, సోమయ్య, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్,కార్యదర్శి ఎల్లయ్య, మంత్రి పీఏ సాంబన్న తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బచ్చన్నపేట, ఆగస్టు28, ప్రభాతవార్త:**
ముప్పై ఏడేళ్ల తరువాత మొదటిసారి ఒకచోట కలుసుకుని కష్టసుఖాలను పంచుకుని భావోద్వేగాలకు గురైన అపురూప సన్నివేశం ఆదివారం మండలకేంద్రంలోని ఎస్వీగార్డెన్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆవిష్కృతమైంది. 1984-85సంవత్సరంలో బచ్చన్నపేట ఉన్నత పాఠశాలో కలిసి చదువుకున్న వారంతా ఒకచోట చేరారు. గత స్మృతులను నెమరువేసుకుని ప్రస్తుతం ఒకరి కుటుంబ పరిస్థితులను మరొకరు చెప్పుకుంటూ జీవన ప్రయాణాన్ని వివరిస్తూ కష్టసుఖాలను పంచుకున్నారు. గడిచిన 37ఏళ్లలో పలువురు మిత్రులు భౌతికంగా దూరం కావడంతో కన్నీటి నివాళులర్పించారు. చాలాకాలం తరువాత కలిసిపోవడంతో పలుకరించుకుని ఒకరికొకరం తోడుండి కష్టసుఖాలను పంచుకుంటు ముందుకు సాగుదామని నిర్ణయించారు. సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు ఎవరి కుటుంబంలో ఎలాంటి ఆపద వచ్చినా ఆర్థికంగా ఆదుకునేందుకు వెనుకాడవద్దని తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కేశవర్ధన్, పూర్వ విద్యార్థులు తేలుకంటి మురళి, వేణుగోపాల్, పృథ్వీరాజ్, హరిచరణ్, శివ, రాంరెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి,శ్రీనివాస్, రమాదేవి, శ్రీమి,విజయ, జ్యోతిరాణి, స్వరూపారాణి, పద్మావతి, పద్మజ, రాజమౌళి, లక్ష్మారెడ్డి, సుధారాణి, 55మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**దేవరుప్పుల, ఆగస్టు28, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి బెత్లినారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ ఆధ్వర్యంలో చెక్కులను లబ్ధిదారులు నల్ల రమ్య, నక్క ఐలయ య్య, సుడిగెల సుకన్య, ఎండి.సైదాబిలకు రూ.1.60లక్షల విలువైన వాటిని అందించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.మజార్‌పాషా, గ్రామ ఉపసర్పంచ్ నాగేష్, వార్డుసభ్యులు ఎండి.షఫీ, సులుగూరి మహేష్, లక్ష్మీనారాయణ, రఫశ్రీల్, దొంటిక మహేష్, పాముకుంట్ల శ్రీను, కొమురయ్య, హనుమంతు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి చిన్ననాటిస్నేహితుల ఆర్థికసాయం



**దేవరుప్పుల, ఆగస్టు28, ప్రభాతవార్త:**
మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన ఆర్టిస్ట్, పెయింటర్ గుండు శ్రీనివాస్ (48) గత వారం ఆకస్మికంగా మరణించడంతో మృతుడి కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన వారు కలిసి రూ.16,500 మృతుడు కుమారుడు సాయి, భార్య మంజులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నానాజీ, బోనగరి యాదగిరి, మల్లికార్జున్,ప్రవీణ్‌రెడ్డి, మల్లేశ్ కొత్తవాడ, తండా మల్లేశ్, మమ్మద్ ఇస్మాయిల్, కోనేటి పద్మ, ఒడపల్లి అశోక్, జి.విజయ్‌కుమార్, లక్ష్మణ్, నర్సయ్య, గణగాని ఉప్పలయ్య, ఈదునూరి సోమిరెడ్డి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, ఆగసు 27, ప్రభాతవార్త**
ఇటీవల కిడ్నీ సమస్యతో మృతిచెందిన గాండ్ల సంపత్ కుటుంబాన్ని కురుమ సంఘం యూత్ సభ్యులు పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేసి 17వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల సురేందర్, మరాఠి శివ మొర్రి కుమారస్వామి, కుండె కుమారస్వామి, మరపలా అశోక్, మరాఠి సుమన్, మొర్రి వాసు,మొర్రి అశోక్, అన్న చేరాలు, కొమ్మ అనిల్, చిట్టి సునిల్ పాల్గొన్నారు.



# రూ. 4 లక్షల కుటుంబ భరోసా అందించాలి



దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యత్వం ఉన్న ఫోటో గ్రాఫర్లు విధి నిర్వహణలో ప్రమాద వశాత్తు మరణించినట్లైతే వారికి యూనియన్ తరపున 4లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందించాలని మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు శోభన్‌రావు కోరారు. గతంలో ఈ సహాయం కేవలం 2లక్షలుగా ఉండేదని అన్నారు. ఆదివారం స్థానిక ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు శ్రీనాధరాజు వెంకటపతి రాజు ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. ఈసందర్భంగా తోటి ఫోటోగ్రాఫర్ మిత్రునికి రక్తదానం చేసిన మర్రిగూడెం ఫోటోగ్రాఫర్ 5డి కుమార్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం సభ్యులు జిల్లా అధ్యక్షునికి అనేక సమస్యలపై వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వం కలిగిన ఫోటోగ్రాఫర్లు ఒకొక్కరూ కేవలం 20రూపాయల చొప్పున కలెక్ట్ చేసినా మరణించిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవచ్చునన్నారు. సంఘంలో క్రమం తప్పకుండా సభ్యత్వం చెల్లిస్తూ ఎటువంటి బకాయిలు లేనివారికే ఈ కుటుంబభరోసా పథకం అమలవుతుందన్నారు. ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లును ప్రత్యేకంగా గుర్తించక పోయినప్పటికీ వివిద సంఘాల ద్వారా ఒకరికుటుంబానికి మరొకరు అండగా నిలవడం ఎంతో మంచి అలోచన అన్నారు. ప్రతి ఆగష్టు 19 అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం నుండి మరలా ఆగష్టు 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘంలో ఉన్న సభ్యుల వివరాలను పరిశీలించి, మరణధృవీకరణ జరిగినపిదప ఆ కుటుంబానికి బరోసా కల్పించడం న్యాయమైన సేవగా గుర్తించారు. క్రొత్తవారిని కూడా సంఘంలో చేర్పించుకోవడానికి స్థానిక ఫోటోగ్రాఫర్లు ప్రోత్సాహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ప్రభాకరరావు, కుంపటి సత్యం, సతీష్, పెంటయ్య, వేణు, హరివిల్లు ల్యాబ్ సత్యనారాయణ, రామకృష్ణ, నాగేష్, శ్రావణ్ కుమార్, సత్యంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనానికి సమ్మె సెగ?

## కోట్ల రూపాయల్లో బకాయిలు చేతులెత్తేస్తున్న నిర్వాహకులు!!

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వాలు సమన్వయంగా అమలు పరుస్తున్న అనేక సంక్షేమ పథకాలలో విద్యాశాఖకు సంబంధించి మద్యాహ్నభోజన పథకం అత్యంత ప్రతిష్మాత్మకమైనది. అలాంటి బృహత్కర పథకం అమలు ఇప్పుడు అప్పుల ఊబిలో చిక్కుకుంది. మద్యాహ్నభోజన బిల్లులు, నిర్వాహకుల వేతనాలు, కోడిగ్రుడ్డు ధర పెంపుదల అనే మూడు అంశాలపై మద్యాహ్నభోజన కార్మికులు అనేక కార్మిక సంఘాలతో సంఘటితమై ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించుకున్నా వారి గోడు వినేవారే కరువయ్యారు. లాక్‌డౌన్ ఎత్తివేత అనంతరం అనగా సెప్టెంబర్ 2021 నుండి నేటి వరకూ నిర్వహింప బడుతున్న బడుల పని దినాలలో రెండు విద్యా సంవత్సరాలు, రెండు ఆర్థిక సంవత్సరాలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై మొదటి త్రైమాసికం పూర్తవుతున్నప్పటికి గత ఏడాది మార్చి వరకూ పూర్తిస్థాయిలో బిల్లులు, వేతనాలు చెల్లించలేని దుస్థితి.. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలుమార్లు ధర్నాలు, సమ్మె నోటీస్‌లు, రాస్తారోకోలు వంటి నిరసనలు చేపట్టినా అధికారుల్లో మాత్రం పూర్తిస్థాయిలో చలనం రావడం లేదని అందుకై ఇక మద్యాహ్నభోజనాన్ని వండి పెట్టలేమని నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారు. మరోపక్క పెరిగిన నిత్యావసర ధరలు, మార్కెట్‌లోని కోడిగ్రుడ్డు ధరకు ప్రభుత్వం చెల్లించే ధరలకు నింగికి, నేలకు ఉన్నంత వ్యత్యాసం ఉంటుందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మద్యాహ్నభోజన కార్యక్రమానికి ఇకనుండి సమ్మెసెగ తగలనుంది. మద్యాహ్నభోజన కార్మిక



నిర్వాహకుల వేతనాలు రూ.1000 నుండి రూ.3వేలకు పెంచుతామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎలాంటి ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయక పోవడంపై ఉవ్వెత్తున మండిపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.150కోట్లు బకాయి ఉందంటే వీరి పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో ఇట్లే తెలుసుకోవచ్చు. లాక్‌డౌన్ ఎత్తివేత అనంతరం ఒకసారి సిఎఫ్ఎంఎస్ విధానం అంటూ మరోకసారి ఐఎఫ్ఎంఎస్ విధానం అంటూ కాలయాపన చేస్తూ గడచిన ఆర్థిక సంవత్సరం ముగింపు అనగా మార్చినాటికి చెల్లించాల్సిన బకాయిలు ఉమ్మడి భద్రాద్రి ఖమ్మం జిల్లాల్లో సుమారు రూ.5 కోట్లకు పైగా ఉంటుందని అధికారుల అంచనా. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంఇ ఇప్పటి వరకూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎలాంటి నిధులు విడుదల కాకపోవడం గమనార్హం. ఇటీవల కాలంలో గత ఏడాది బకాయిలకు సంబంధించిన నిధులను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని నిర్వాహకులకు అందజేసేలా చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మద్యాహ్నభోజన కార్మికులు వాపోతున్నారు. ఒకప్రక్క ప్రభుత్వం గ్రీన్ ఛానల్ పథకం ద్వారా మద్యాహ్నభోజన పథక నిధులు తక్షణం చెల్లిస్తామని ప్రకటనలు చేస్తూ మరోపక్క కోట్లరూపాయల బకాయి పడిఉండటం



ప్రభుత్వానికి ఈ పథకం అమలుపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఇట్లే చెప్పవచ్చు. నెలవారి బిల్లులకోసం అప్పులు చేసి పుస్తెలు తాకట్టు పెట్టిన సంఘటనలు, అప్పులు చేసి విద్యార్థులకు మేము మద్యాహ్నభోజన వండి పెట్టలేమని నిలిపి వేసిన సంఘటనలు ప్రతీనిత్యం ఏదో ఒకచోట పత్రికా రూపంలో బహిర్గతమౌతుంది. కొన్ని పాఠశాలల్లో అయితే ఉపాధ్యాయులే మద్యాహ్నభోజన కార్మికుల అవతారం ఎత్తి వండిపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి విపత్కర పరిస్థితులలో తామిక పాఠశాలల్లో వంటచేయబోమని ప్రభుత్వం బకాయి నిధులు చెల్లించేంతవరకూ మద్యాహ్నబోజన పథకాన్ని నిర్వహించబోమని శనివారం పాఠశాలల్లో జరిగిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో జిల్లా వ్యాప్తంగా తమ గళాన్ని వినిపించారు. ఈ నేపధ్యంలో తాజా పరిస్థితులను పరిగణలోకి తీసుకొని సిఐటియు ఆధ్వర్యంలో నేటి నుండి దశలవారి సమ్మె సైరన్ మోగించింది. ఇకనైనా అధికారులు మద్యాహ్నభోజన పథక నిర్వహణపై తక్షణ చర్యలు తీసుకొని తక్షణమే బిల్లులు చెల్లించకుంటే మద్యాహ్నభోజన పథకం అనే కార్యక్రమ నిర్వహణ ఇక పాఠశాలల్లో ఉండబోదని దీని పర్యావశానం ప్రభుత్వ విద్యావ్యవస్థపై, ప్రభుత్వంపై పరోక్షంగా పడుతుందని ఉపాధ్యాయ సంఘ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడుదాం

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త: ఈనెల 31వ తేదీన జరుపుకునే వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతీ ఒక్కరం మట్టివిగ్రహాలను వాడదామని, పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మనం ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే వినాయక చవితి పండుగను మట్టివిగ్రహాలతోనే జరిపి పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. అదే విధంగా, విద్యుత్, పోలీస్, రెవెన్యూ అధికారులకు సహకరించాలని, మండపాల వద్ద భక్తిపాటలే పెట్టాలని కోరారు. నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో కూడా అధికారుల సూచించిన ప్రదేశంలోనే నిమజ్జనాలు చేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ సమన్వయ సహకారాలతో అధికారులకు సహకరిస్తూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.






## విఆర్ఏల హామీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు

### విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బండెల జితేందర్

### చెవిలో పూలతో విఆర్ఏల నిరసన

### రేపటి నుండి ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని వెల్లడి



కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త గత 35రోజులుగా విఆర్ఏలు తమ విధులు బహిష్కరించి సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం నిరవధిక ధీక్ష చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఇసుమంత కూడా విఆర్ఏల పట్ల స్పందన లేకపోవడం దారుణమని విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బండెల జితేందర్ అన్నారు. రేపటి లోగా జిఓ విడుదల చేయకపోతే ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడించి అమరణ నిరాహార ధీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్లు బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ భక్తు తిరుపతి, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య, విఆర్ఏలు గడ్డం సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, రఘురాం, వెంకటేష్, రామలక్ష్మీ, నాగరాజు, రాకేష్, వెంకటస్వామి, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

కారేపల్లి, ఆగష్టు 28,ప్రభాతవార్త ఈనెల 31న నిర్వహించే వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని కారేపల్లి రూరల్ సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్ఐ కుశకుమార్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసే కమిటిలు ఈనెల 30లోపు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వినాయక విగ్రహం వద్ద మైక్ ఉపయోగించుకుంటే రోజుకు రూ. 100 చొప్పున చలానా కట్టి ఏసిపి వైరా ద్వారా మైకు పర్మిషన్ తీసుకోవాలన్నారు. వివాదాస్పద స్థలాల్లో, చర్చిలు, మసీదులు, పాఠశాలల వద్ద విగ్రహాల ప్రతిష్ట చేయరాదన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయంకాకుండా రహదారి మార్గానికి దూరంగా మండపాలను ఏర్పాటుచేసుకోవాలన్నారు వినాయక విగ్రహ ప్రతిష్ట కోసం బలవంతంగా వసూళ్ళు చేయరాదని అలా చేసినట్లు అయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు విగ్రహ ప్రతిష్ట అనంతరం మండపం వద్ద 24 గంటలు కమిటకి సంబంధించిన వ్యక్తి తప్పనిసరిగా ఉండే విధంగా ఏర్పాటుచేసుకోవాలన్నారు. మండపం వద్ద అశ్లీల నృత్యాలు, రికార్డింగ్‌డాన్స్‌లు అనుమతించబడవన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారుల నుండి తాత్కాలిక అనుమతులు తీసుకుని విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలన్నారు వినాయక నిమజ్జనం రోజున కేటాయించిన స్థలాల్లోనే వేడుకలు జరుపుకోవాలన్నారు. అదేవిదంగా బాణాసంచా పేల్చడం, డిజెలు నిషేదించడమైందన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ పోలీసు సిబ్బందికి నిర్వాహక కమిటి సభ్యులు, ప్రజలు సహకరించాలని కోరారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# 'ఆసరా'తో భరోసా..

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి
హామీలన్నీ అమలు చేస్తున్న సిఎం కేసిఆర్
ప్రతిపక్ష పార్టీల చెంపపెట్టుగా కొత్త ఫెన్షన్‌ల మంజూరు
టిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలి



**చిట్యాల, ఆగష్టు 28, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన లబ్దిదారులకు 'ఆసరా' ఫించన్‌లను అందిస్తుందని, ఆసరాతో ప్రభుత్వం ఎంతోమంది నిరుపేదలకు, అర్హులైన లబ్దిదారులకు భరోసా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని దూత్‌పల్లి, ఒడితల, లక్ష్మీపురం తండా, కాశీగడ్డ తండా, గోపాలపురం, చల్లగరిగ, జూకల్, ముచినిపర్తి గ్రామాలలో నూతనంగా మంజూరైన 'ఆసరా' ఫించన్ మంజూరు పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. చల్లగరిగ సర్పంచ్ కర్రె మంజుల-అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర హజరై మాట్లాడారు. ఆంధ్ర వలస పాలకుల పాలనలో 65ఏండ్లుగా తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక దగా పడిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న పిదప, సిఎం కేసిఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని, అంబానీలకు కొమ్ము కాస్తూ దేశ ప్రజలకు ఆదాయాన్నిచ్చే అనేక పరిశ్రమలను అమ్మేస్తున్నాడని ఆరోపణలు గుప్పించారు. ఆస్తులను అమ్మే పార్టీలను తరిమి కొడుతూ, సంక్షేమం వైపు నడువాలని సూచించారు. రూ.75 ఉన్న ఫెన్షన్‌లను సిఎం కేసిఆర్ రూ.2016, 3016లకు పెంచి అందిస్తున్నారని గుర్తు చేశారు. రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ.6వేల పెట్టుబడి సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని కొనియాడారు. దళిత బంధు పథకంతో షెడ్యూల్డ్ కులాల వారి జీవితాలతో వెలుగులు నింపుతూ, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం, ఉపాధి కల్పన, ఉద్యోగాల కల్పనలను మరిచి మత ఘర్షనలను సృష్టించి, కేంద్ర ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీల వింత నాటకాలను తెలుసుకొని అడుగులు వేయాలని సూచించారు. ప్రస్తుతం మంజూరైన ఫించన్‌ల డబ్బులను వచ్చే నెల నుండి జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఫెన్షన్‌ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన లబ్దిదారులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశ:లో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, సర్పంచ్‌లు దుప్పతి రజిత, నందికొండ కవిత, పుట్టపాక మహేందర్, పులి వెంకట్, ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ మొగిలి శ్రీనివాస్, ఎంపిటీసీలు పీసర సుశీల, జంబుల తిరుపతి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మలయ్య, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటాలు

సీపీఐ జిల్లా కార్యదర్శి కే రాజ్‌కుమార్



**భూపాలపల్లి, ఆగష్టు28, ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సీపీఐ ఆద్వర్యంలో పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సీపీఐ జిల్లా సమితి సమావేశం కామ్రేడ్ పన్నాల కుమారస్వామి అద్యక్షతన ఏర్పాటు చేయగా రాజ్‌కుమార్ మాట్లాడారు. పోడు భూములు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, అకాల వర్షంతో దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాది కల్పన, రైతు సమస్యలు వంటి అనేక సమస్యలను సాధించటం కోసం పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 4,5,6 తేదీలలో శంషాబాద్‌లో నిర్వహించే సదస్సులో డెలిగేట్లను ఎంపిక చేసి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో మోటపలుకుల రమేష్, పైల్ల శాంతికుమార్, పరమాండ్ల రాజయ్య, అన్నారపు రాజేందర్, క్యాతరాజు సతీష్, ఎం విజేందర్, ఎన్ రాజయ్య, అబ్దుల్ నబి, పి శ్రీనివాస్, పోషం, బానుమతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మైనార్టీ నాయకులు



**భూపాలపల్లి, ఆగష్టు28, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మైనార్టీ స్కూల్, కాలేజి నిర్మాణం కోసం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఐదు ఎకరాల స్థలంను కేటాయించినందుకు గాను ఆదివారం మైనార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో ఆప్షన్ మెంబర్‌లు ఎండి రహీం, ఎండి యాకుబ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ కరీం, మహ్మద్ రాజ్‌మహ్మద్, బాబుమియా, అంజద్ పాల్గొన్నారు.

## మండపాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**అశ్వారావుపేట అర్బన్, ఆగష్టు 28 ప్రభాతవార్త:**
వినాయక చవితి పర్వదిన ఉత్సవాలను పురష్కరిం చుకొన మండపాల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని ఎస్ఐ చల్లా అరుణ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉత్సవాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలు నిర్వహించేవారు ముందుగా కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ నుండి అనుమతి తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీస్ వారికి తెలియజేసి కమిటీ అనుమతి పొందాలన్నారు. మైకులు ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ అనుమతి తీసుకోవాలన్నారు. డిజె సౌండ్‌లకు అనుమతిలేదన్నారు. మట్టివిగ్రహాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ మండలపాల వద్ద దేముడు పాటలే పెట్టాలన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకునే క్రమంలో రోడ్లు బ్లాక్‌చేయడం, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలు విజయవంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

## విద్యుత్ అమరవీరులకు జోహార్లు

**భూపాలపల్లి, ఆగష్టు28, ప్రభాతవార్త**
విద్యుత్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ప్రకటించారు. ఆదివారం భూపాలపల్లి మండల కమిటి ఆద్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ పోలంపల్లి గ్రామంలో వెలిశెట్టి రాజయ్య అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ 2000 ఆగస్టు 28వ తారీఖున హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో శాంతియుతంగా నిర్వహించిన వామపక్షాల ర్యాలీలో కాల్పులు జరుగగా నలుగురు అసువులు బాసారన్నారు. వారికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎండి ప్రీతి,



రమేష్, కిరణ్, ఎండి రాజక్, కిట్లు రాజేందర్ పాల్గొన్నారు.

## 35 శాతం లాభాల వాటా ప్రకటించాలి



**కోల్‌బెల్ట్, ప్రభాతవార్త**
సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటాను చెల్లించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు వచ్చిన నికర లాభాల్లో 35 శాతంను కార్మికులకు పంపిణీ చేయాలన్నారు. ఐదు మాసాలు గడుస్తున్నా వారి క ఆదాయం లెక్కలు ఇప్పటి వరకు ప్రకటించలేదని, ఇప్పటి వరకైనా ఆదాయంను ప్రకటించి వాటాను అందజేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. కార్మికుల శ్రమతో సింగరేణి సంస్థ ప్రతి ఏటా లాభాలతో నడుస్తు ందని, వాటాను పంచి ఇవ్వటంలో ప్రతి ఏటా జాప్యం చేసు_న్నదని, ఎటువంటి టాక్స్‌లు లేకుండా వాటాను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, రాళ్లబండి బాబు, నామాల శ్రీనివాస్, రవి, జయశంకర్, రాయనర్సు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా వీహెచ్‌పీఎస్ 15వఆవిర్భావ దినోత్సవం

**లింగాలఘణపురం, ఆగష్టు28, ప్రభాతవార్త:**
లింగాలఘణపురం మండలకేంద్రంలో ఘనంగా వీహెచ్‌పీఎస్ 15వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం వికలాంగులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వీహెచ్‌పీఎస్ గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య అధ్యక్షత వహించగా, మండల కన్వీనర్ గడ్డం సోమరాజ్ ముఖ్య అతిథిగా హజరై వీహెచ్‌పీఎస్‌జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్లు ఆరువేలకు పెంచాలని, అరుహలైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన దివ్యాంగులకు లోన్లు, వాహనాలు మంజూరు చేసి వారిపురోగతికి కృషిచేయాలన్నారు. వికలాంగ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి అర్హులైన ప్రతీ ఒక్కరికి న్యాయం చేయాల్సిందేనన్నారు.



# నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ శాశ్వత పరిష్కారం చూపాలి





*గార్ల, ఆగస్టు28 ప్రభాతవార్త:*
మిషన్ భగీరథ పథకం ద్వారా నీటి సరఫరా చేయని సందర్భాలలో గ్రామపంచాయితీ ద్వారా పంచాయితీ ప్రజలకు నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ శాశ్వత పరిష్కారం చూపి నీటిని అందించేందుకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ పట్టణ ప్రజలతో కలిసి డిమాండ్ చేశారు. గతవారం రోజులుగా మంచినీటిని సరఫరా చేయకపోవడంతో పడుతున్న అవస్థలు తట్టుకోలేక ఖాళీబిందేలతో రహదారిపై బైటాయించి మంచినీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజలకు కనీస మంచిని అందించలేని ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామాలు చేయాలని నినాదాలు చేస్తు స్థానిక ప్రజలతో కలిసి గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మిషన్ భగీరథనీటి సరఫరా పైపులైనుల మరమ్మతులు ఏర్పడితే చాలు రోజుల తరబడి నీటి సరఫరా లేక మండల కేంద్రప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. నిత్యం నీటితోనే నిత్యజీవితం మొదలవుతుందని, పంచాయితీ పరిధిలో పాఖాలయేటి ఒడ్డున ఫిల్టర్‌బెడ్ ఉందని, రాజీవ్‌టెక్నాలజీ బావి ఉందని, వీధులలో చేతిబోర్లు, పురాతన బావులు నీటి సరఫరాకు అందుబాటులో ఉన్నాయని, అన్ని ఉన్నా అల్లుడినెత్తిన శని అన్నచందంగా నీటి సరఫరా చేయుటకు ప్రత్యామ్నాయ పరిష్కారం చూపకుండా పంచాయతీ మొద్దునిద్రలో తూగుతుందని ఆయన మండిపడ్డారు. మిషన్‌భగీరథ పథకం రాకముందు యేండ్ల తరబడి ఫిల్టర్‌బెడ్ ద్వారా మంచినీరు సరఫరా జరిగేదని, అవికూడ మరమ్మతులతో సక్రమంగా నీటిసరఫరాకు నోచుకోక యేండ్ల తరబడి ఇబ్బందులు పడేతూనే ఉన్నారని, మిషన్‌భగీరథ పథకంద్వారా అయిన నీటి కష్టాలు పోతాయని ఆశపడ్డ ప్రజలకు నిరాశయే మిగులుతుందని విమర్శించారు. పంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్, 14మంది వార్డుసభ్యులు, ఇద్దరు ఎంపిటిసీలు ఉన్నా ప్రజలు సమస్యలు పరిష్కారం కాక సమస్యలతోనే ఇబ్బందులు పడుతూనే ఉంటున్నారని, ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కోంటున్న నీటి సమస్యకు ప్రత్యామ్నాయంగా శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, కందునూరి కవిత, గుండేటి వీరభద్రం, స్థానిక ప్రజలు, తదితరులున్నారు.

# రైతులకు కొత్తరుణాలు మంజూరు చేయాలి




*గార్ల, ఆగస్టు28 ప్రభాతవార్త:*
గతంలో రైతులకు ఇచ్చిన రుణాలు ఒకేదఫాలో మాఫీ చేసి కొత్తరుణాలు మంజూరు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. సెప్టెంబర్6న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దర్నా ప్రదర్శన ను జయప్రదం చేయాలని కోరుతు ప్రచారంలో భాగంగా చిన్నకిష్టాపురం, అంజనాపురం గ్రామంలో చేపట్టిన ప్రచారంలో ఆయన మాట్లాడుతు ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వేసిన పంటలను నష్టపోయారని, దేశానికి తిండి గింజలు అందించే రైతు నేడు బ్యాంకు అప్పులు తీర్చలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడన్నారు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతు, ప్రజాసమస్యల పరిష్కారంలో దృష్టిసారించి ఆదుకోవాలని సూచించారు. రైతులు తీసుకున్న రుణాలను బేషరతుగా మాఫి చేయాలని, రైతు, కౌలురైతులకు ఖరీఫ్ సీజన్ కొత్తరుణాలు ఇవ్వాలని, రైతుభీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి పథకాలు రైతులందరికి వర్తింపచేయాలని, అర్హతకలిగిన ప్రతిరైతు, కూలీలకు నూతన పెన్షన్ ఇవ్వాలని, నకిలి విత్తనాలు, పురుగుమందుల విక్రయదారులపై చర్యలు చేపట్టాలని, ప్రజాసమస్యల పరిష్కారం చూపాలని పరిష్కార సాధనలో జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాలలో వినతిపత్రాలు సమర్పన, వచ్చేనెల6న రైతులు, కూలీలు భారిసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మంగిలాల్, వాల్కి, కిషన్, సాయి, రాందాస్, వీరన్న, మంగిణి, లక్ష్మీ, తదితరులున్నారు.

# రెడ్‌స్టార్ యూత్ ఆర్థిక సహాయం అందజేత



*గార్ల, ఆగస్టు28 ప్రభాతవార్త:*
మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వాయిద్యకళాకారుడు ఏర్పుల కరుణాకర్ కుటుంబానికి రెడ్‌స్టార్ యూత్ ఆద్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా రెడ్‌స్టార్ యూత్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. మృతుడి భార్య స్వరూప, కుమారుడు చందు,లకు ఆర్థిక సహాయం అందించి మనోధైర్య అందించారు. సమాజంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు పలుకార్యక్రమాలలో రెడ్‌స్టార్ యూత్ ఆర్థికంగా చేయూత అందించడం అభజనందనీయమని, భవిష్యత్‌లో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలని గ్రామస్తులు సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు వంగేరి పెద్ద వెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, ఐవి, రెడ్‌స్టార్ యూత్ వింకొండయ్య, సిహెచ్ కోటి, చందు, శ్రీను, నరేష్, అనిల్, ఉపేందర్, ప్రణయ్, మహేష్, రణదీర్, వినిత్, రాంబాబు, సాయి, బన్ని, తదితరులున్నారు.

# కషాయికరణతో విద్యార్థుల్లో మతోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న కేంద్రం




*నర్సంపేట,ఆగస్టు 27,ప్రభాతవార్త*
కేంద్ర ప్రభుత్వం కాషాయికరణతో విద్యార్థుల్లో మతోన్మాధాన్ని ప్రేపిస్తుందని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జునలు అన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యల అధ్యాయానిక చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర నాలుగో రోజు వరంగల్ జిల్లా నర్సంపేటకు చేరుకుంది. ఈ మోటార్ సైకిల్ యాత్రకు విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో ఘనంగా స్వాగతం పలికారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం మతోన్మాద విధానాలన అవలంభిస్తూ విద్యను కాషాయికరణచేసేందుకు శత విధాల ప్రయత్నిస్తున్నదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి బట్జెట్లో కనీసం 15శాతం కూడా కేటాయించకపోవడంతో పేద మధ్యతరతి విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపివేస్తూ కూలీలుగాకార్మికులుగా మారుతున్నారని మరో వైపు రాష్ట్రంలో కేసిఆ ప్రభుత్వం కేజీ టూ పీ ఉచిత విద్య హామీని అమలు చేయకుండ ప్రైవేటుకార్పొరేట్ విద్యాసంస్తలకు ఊతమిచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ క్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో విపరీతమైన ఫీజులు దండుకుంటున్నారని ప్రభుత్వ స్కూల్లో హాస్టల్స్ కళాశాలలు, అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు, ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్ యాత్రలో అనేక విద్యారంగ సమస్యలను వెలుగులోకి వస్తున్నాయని ఆయాసమస్యలపై రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యమాలను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తామని. పేద మధ్య తరగతి విద్యార్థులు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ విద్యారంగ రక్షణకుచేపట్టే ఉద్యమాల్లోభాగస్వామ్యం కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గోనె కుమారస్వామి వంగాల రాగసుధ, కుసుంభ బాబురావు, మహ్మద్ రాజాసాహెబ్, కొత్తపెల్లి చిరంజీవి, గణిపాక బిందు,రమేష్,అంజలి, సారిక, నిహాల్, కుక్కల యాకన్న, సాయి, అశోక్,సూరన్న పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు


## పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



*మరిపెడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:*
మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం మరిపెడ మండలం పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దిగజర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దేవరశెట్టి లక్ష్మీనారాయణ, కోశాధికారిగా తమ్మిశెట్టి వీరభద్రం, గౌరవాధ్యక్షులుగా ఊరుకొండ రమేష్, గౌరవ సలహాదారులుగా మాసబత్తిని సతీష్, గూడూరు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ వ్రాతపరీక్షలు

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్



*ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:*
జిల్లా పరిధిలోని కానిస్టేబుల్ ప్రిలిమినరీ వ్రాతపరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలకు 33 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 10190 మందికి గాను 9432 మంది హాజరు కాగా అందులో 758 మంది గైర్హాజరయ్యారని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సదయ్య, రఘు, ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావు, తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న సిఎం కేసీఆర్



*చిన్నగూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:*
వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు నెలవారిగా ఫించన్లు ఇస్తూ సిఎం కేసీఆర్ వారికి అండగా ఉంటున్నారని ఎంపీ, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌తో కలిసి నూతనంగా మంజూరైన ఫించన్ల కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక మందికి ఫించను కార్డు మంజూరయ్యాయన్నారు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయడం కోసం ప్రతి వ్యక్తి ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి వల్లూరి పద్మా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపి పిల్లి వీరయ్య, జెడ్పీటీసి మూల సునీత మురళీధర్ రెడ్డి, ఎంపీడీవో కె. శ్యాంసుందర్, సర్పంచ్ కొమ్ము మల్లయ్య, బంటు ఉపేందర్, ధర్మసోత్ రాంసింగ్, మంగపతిరావు, మన్నెం చెన్నయ్య, వల్లూరి చెన్నారెడ్డి, బదావత్ రాము,పాల్గొన్నారు.

# రైతుల ఆదాయం, మద్దతు ధరలో మార్పు కావాలి: బొంతు



వైరా,ఆగస్ట్ 28,ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఎరువుల బ్రాండ్, ఎరువుల దుకాణాల పేరు మార్పు వ్యవసాయం అభివృద్ధికి దోహదం చేయలేదని వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర, రైతుల ఆదాయంలో మార్పు కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన స్టడీ సర్కిల్‌లో రాంబాబు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే బ్రాండ్ భారత యూరియా, భారత డిఏపి పేరుతో ఎరువులు విక్రయం వలన సంక్షోభంలో ఉన్న వ్యవసాయ సాగుదారులకు ఎలాంటి ఉపయోగం లేదని, దీనివలన వివిధ కంపెనీల ఎరువులను నిరక్ష్యరాస్యత ఉన్న రైతులు గుర్తించడం కష్టమవుతుందని , డీలర్లకు ఎక్కువ కమీషన్లు ఇచ్చే ఎరువులు రైతులకు బలవంతంగా అంటగట్టే అవకాశం ఉందని అన్నారు. ఎరువులు విక్రయ దుకాణాల పేరు ప్రధానమంత్రి ఎరువులు విక్రయ కేంద్రాలుగా నామకరణం చేయడం వలన రైతులకు ఏమి ఉపయోగం అని ప్రశ్నించారు. వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల్లో రైతుల ఆదాయంలో మార్పు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలని, సన్నచిన్నకారు, కౌలు రైతులకు ఉచిత ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్, పారుపల్లి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, మందడపు రామారావు, పారుపల్లి కృష్ణారావు, నారికొండ అమరేందర్, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# మాదినేని సునీతకు మాతృవియోగం



వైరా,ఆగస్ట్ 28,ప్రభాతవార్త:
వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాతృమూర్తి రమణాదేవి(60) ఆకస్మికంగా మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులకు లయన్స్‌క్లబ్ సభ్యులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్ నంబూరి మధు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, గ్రేట్ విజన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, కోశాధికారి కిషన్‌రాయ్, మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి సత్యంబాబు, కొల్లా రాంబాబు, దొడ్డా జగన్, నూకల ప్రసాదరావు, నూకల వాసు, నూకల అన్నపూర్ణ, రాయపూడి రజని, పుష్పలత, పెనుగొండ ఉపేందర్‌రావు, కాటేపల్లి రామకృష్ణ, షేక్ పాషా, ఆదూని సురేష్, బండారుపల్లి రవీందర్, గజ్జల కృష్ణమూర్తి, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, ఏపూరి రాజారావు, రామకృష్ణ, టీచర్ రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, కట్టా శేఖర్‌బాబు ఉన్నారు.




## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నర్సింహులపేట,ఆగష్టు 28,ప్రభాతవార్త
బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే కేసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని తెరాస మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 57సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన ్షన్ అందిస్తామని చెప్పి,నేడు అర్హత కలిగిన వారందరికి పెన్షన్ ఇవ్వబోతున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.మండలంలోని మంజూరైన పెన్షన్లను డోర్నకల్ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా మండలంలోని పెద్దనాగారం సే ్టజి,మండల కేంద్రం నర్సింహులపేటలో లబ్దిదారులకు అసరా పెన్షన్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, వాటర్ బాటిల్‌లు పంపిణీ



కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:
కామేపల్లి మండల పరిధిలోని ఊటవాగు ఆదివాసీ విద్యార్థులకు ఖమ్మం యూత్ అసోసియేషన్ (ఎన్జీవో) ఖమ్మం చైర్మన్ శ్రీదిటి శ్రీతేజల ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సారథ్యంలో ఆదివారం బ్యాగ్స్, నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్, జమంత్రీ బాక్స్ పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థులు విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలని కోరారు.మంచి అలవాట్లను అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీదిటి శ్రీకాంత్,అర్జున్‌సింగ్, బట్టు రాహుల్‌నాయక్, గుంటి వంశీ, శ్రీదిటి శ్రీనివాస్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు దుగ్గి క్రిష్ణ, ముక్తి సాంబశివరావు, వజ్జ రామారావు, ఏర్పల శాంతయ్య, దుగ్గి పాపారాణి, ముకేష్, సోమయ్య,ఊటవాగు స్కూల్ టీచర్, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేపు ఛలో కలెక్టరేట్ ముట్టడి

కామేపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :
ఆహారోత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలని ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ ఆదివారం డిమాండ్ చేశారు. జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్ తెలిపారు.కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో జీఎస్టీకి వ్యతిరేకంగా నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అధిక పన్నులు వేస్తూ ప్రజల నడ్డి విరుస్తోందని పేర్కొన్నారు.భోగి భద్రయ్య,కల్తీ లక్ష్మీనారాయణ,చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ




వైరా,ఆగస్ట్ 28,ప్రభాతవార్త:
గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కానిస్టేబుల్ కాంపిటేషన్ ఎగ్జామ్స్‌కు హాజరైన ఎండలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, పోలీస్ వారికి సుమారు 150 మందికి ఓఆర్ఎస్ జ్యూస్, బిస్కెట్స్ అందించారు. ఈ సందర్భంగా జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం సంతోషదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్‌రాయ్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ పరీక్షలు

### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఏసిపి రెహమాన్

వైరా,ఆగస్ట్ 28,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరీక్షలను ఆదివారం వైరాలో ప్రశాంతంగా ముగి శాయి. వైరాలోని మధు విద్యాలయం, ఠాగూర్ విద్యాలయం, న్యూలిటిల్ ఫ్లవర్స్ పరీక్షా కేంద్రాల్లో సుమారు 971 మంది కానిస్టేబుల్ అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వైరా ఏసిపి రెహమాన్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణానికి చెందిన 18వ వార్డు లెనిన్ నగర్ కాలనీకి చెందిన భరతపూరి నాగరాజు శనివారం ఉదయం రైలుఢీకొని మృతిచెందగ కా ంరగెస్ పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాల వేసిన, మృతుని కుటుంబాన్ని పరామర్శించి 10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీంద్‌రావు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు,అలకుంట నాగులు, శ్రీరామోజు మురళి, రమేష్, నవీన్, పిన్నింటి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

దమ్మపేట రూరల్ ,ఆగష్టు28 ప్రభాతవార్త :
వినాయకచవితి ఉత్సవాలకు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరిగ్గా తీసుకోవాలని స్థానిక పోలీస్ యసై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం మీడియా సమావేశంలో ఈ మేరకు వివరాలను అందించారు. వివిద గ్రామాలలో, ప్రధాన కూడళ్ళు వద్ద గణేష్ ఉత్సవాలను నిర్వహించాలనుకునేవారు పోలీసులను సంప్రధించాలన్నారు. ప్రభుత్వంవారు సూచించిన వెబ్‌సైట్లలో వివరాలను పంపించాలని, మైక్ పర్మిషన్, పంచాయితీ పర్మిషన్ వంటి అనేక పర్మిషన్‌లు పొందిన తర్వాతనే ఉత్సవాలకు అనుమతి ఇస్తామని అన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. మరిన్ని వివరాలకు పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలని సూచించారు.




## ఇనుగుర్తిలో గ్రామదేవతలకు మొక్కులు

*కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త*

మండలంలోని ఇనుగుర్తి గ్రామ శివారులో రాజ్యసభ సభ్యుడు ఒద్దిరాజు రవిచంద్ర వ్యవసాయక్షేత్రంలోని గ్రామదేవతలకు ఆదివారం ఒద్దిరాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా సతీసమేతంగా హాజరై ముత్యాలమ్మ తల్లికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రమంతటా పంట పొలాలన్నీ సుభిక్షంగా ఉన్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ సాగు చేసుకుంటున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. రైతు సంతోషంగా ఉన్నప్పుడే గ్రామదేవతలకు మొక్కులు చెల్లిస్తూ సంబురాలు జరుపుకుంటారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఒద్దిరాజు సోదరులు కిషన్, దేవందర్, వెంకటేశ్వర్లు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వర్‌రావు, సర్పంచ్ దార్ల రామ్మూర్తి పాల్గొన్నారు.



## మావోయిస్టుల కదలికలపై సమాచారం ఇవ్వండి

*గంగారం, ఆగస్టు 28, ప్రభాతవార్త*

ఏజెనీ ్స ప్రాంత ప్రజలు ఎవరు కూడా మావోయిస్టులకు సహకరించకూడదని, ఆశ్రయం కల్పించకూడదని, వారి కదలికలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శరత్‌చం ద్ర కోరారు. గంగారం మండలంలోని మావోయిస్టు ప్రభావిత గ్రామాలైన మద్రిగూడెం, కామారం గ్రామాలను ఎస్పీ ఆదివారం సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. మావోయిస్టుల సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని, వారి వివరాలను కూడా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్న ఎస్పీ వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వ ధృష్టికి తీసుకువెళతామని తెలిపారు. అనంతరం గంగారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఎస్పీ వెంట గూడూరు సిఐ యాసిన్, ఎస్ఐలు నగేష్, ఉపేందర్‌లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

*కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త*

మండలంలోని ఇనుగుర్తి జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ పాఠశాలలో చదువుకున్న 1997-98 సంవత్సరం ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు పాఠశాల ప్రాంగణం వేదికగా కలుసుకొని తాము ఈ పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర ్భంగా నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం రాజేందర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను అభినందించారు. మంచి భవిష్యత్‌ను పొందాలని ఆశీర్వదించారు. ఆద్యంతం అద్భుతమైన కవితల పఠనంతో సభా ప్రాంగణం పులకించిపోయింది. పూర్వ విద్యార్థి కొమ్మాల సంధ్య సేకరించి వెలువరించిన పూలజాతర బతుకమ్మ పాటల పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థులు తమ గుర్తుగా పాఠశాలకు రూ.70వేల విలువగల వాటర్ ఫ్రిజర్, కలర్ ప్రింటర్, స్కానర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు భోధించిన గురువులు కన్న సాంబయ్య, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, రహమాన్, వెంకట రమణాచారి, జైసాగర్, శ్రీరాములు, పూర్వ విద్యార్థులు అశోక్, చందర్, మురళి, శ్రీనివాస్, రమేష్, రవి, రాజు, నరేష్, రాజేందర్ పాల్గొన్నారు.



## బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

*కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త*

విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై మరోమారు పెనుభారం మోపేందుకు పాలకులు ప్రయత్నిస్తే బషీర్‌బాగ్ విద్యుత్ అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో భవిశ్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా బిజెపి తెలంగాణాలో బలపడాలని, దక్షిణ భారతదేశంలో తన ఉనికిని చాటుకోవాలని చూస్తున్నదని అన్నారు. బండి సంజయ్ తన పాదయాత్రలో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ అమరుల త్యాగాలను కించపరచే విధంగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. రానున్న రోజుల్లో కమ్యూనిస్టు కార్యకర్తలు స్థానిక పోరాటాలు తీ వ్రతరం చేసి గ్రామాలలో సిపిఎం పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గునిగంటి రాజన్న, ఎం.పాపారావు, మోడెం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్రమ్మ, జాటోతు వెంకన్న, సిఐటియు కార్యదర్శి జల్లె జయరాజ్ పాల్గొన్నారు.



## గూడూరులో విహెచ్‌పిఎస్ జెండావిష్కరణ

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*

వికలాంగుల హక్కుల పోరాట సమితి 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరులో ఆదివారం విహెచ్‌పిఎస్ జెండాను ఎగురవేసారు. ఈ మేరకు గూడూరు అటవీ కార్యాలయ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండలశాఖ అధ్యక్షుడు రుద్ర తిరుపతి జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేసారు. డిసెంబర్ లోపు ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన ్న 64 లక్షల మంది దివ్యాంగులు విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జి కత్తి వెంకన్న, హెచ ్చ శివకృష్ణ, శ్రీనివాస్, జోగయ్య, వెంకటేష్, వినోద్ పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్ కార్డుల పంపిణి

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈనెల 29న గూడూరు మండలంలో పర్యటించనున ్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు. మండలంలోని కొల్లాపురం, మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, గూడూరు గ్రామాలలో జరిగే కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొంటారని, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆసరా పెన్షన్‌లు మంజూరు చేసిన లబ్దిదారులకు ఎమ్మెల్యే పెన్షన్ కార్డులు అందజేస్తారని, అదే విధంగా గూడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో పెన్షన్‌కార్డులతో పాటు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా ధరఖాస్తుదారులకు ఎమ్మెల్యే అందజేయనున్నారని తెలిపారు. మ ండలంలోని ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఎమ్మెల్యే పర్యటన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గూడు చెదిరిన కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందజేత

*కొత్తగూడ ఆగస్టు 28 ప్రభాతవార్త*

మండలంలో దుర్గారం గ్రామపంచాయితీలో దబ్బెట రమేష్ ఇల్లు



శనివారం రాత్రి విధ్యుత్ షాక్ గురై పూర్తిగా కాలిపోయి నేలమట్టం బూడిద కావడంతో కట్టుబట్టలే మిగిలిపోయాయని రోదిస్తున్నారు. అది చూసిన వివిధ గ్రామాల ప్రజలు మేముసైతం మీకు తోడుగా నిలుస్తామని అంటూ ముందుకు వచ్చారు. కోమట్లగూడెం రామాలయం కమిటీ చైర్మన్ సైప సురేష్, నర్సంపేట రోటరీ క్లబ్ సెకరేటర్ బాదం రంజిత్‌లు బాధితకుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం రూ 10000 అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలే రాజేష్, గండు నవీన్, శ్రీరామ్ కిరణ్ తదితరులు పాల1్గొన్నారు.

## అగ్నిప్రమాధ బాధితకుటుంబానికి వనప్రేమి ఆర్థిక సహాయం

*కొత్తగూడ ఆగస్టు 28 ప్రభాతవార్త*

దుర్గారం గ్రామానికి చెందిన దబ్బెట రమేష్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయిందని, ఇన్నాళ్లూ కష్టార్జితంతో సంపాదించుకున్న సంపద టూవీల్లర్, ఇద్దరి పిల్లల భవిష్యత్‌కు సంబందించిన ఇంటర్, టెన్త్ మెమోలు మొత్తం కాలి బూడిదైపోయాయి అందుకు వనప్రేమి డాక్టర్ పుల్సం సాంబయ్య తన వంతుగా 25 కిలోల బియ్యం, ఎప్పులు, నూనెలు మొదలగు నిత్యవసర సరుకులను అందజేసి మానవత్వం చాటారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అదుకోవాలని, అలాగే ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనప నరేష్, కార్యదర్శి మల్లెల కళ్యాణి, సీనియర్ ఉపాధ్యాయులు గట్టి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో ఐపీఎస్ శరత్‌చంద్రపవార్ పర్యటన

## మావోయిస్టు కదలికలపై నిఘా పెట్టిన ఎస్పీ

**కొత్తగూడ ఆగస్టు 28 ప్రభాతవార్త**

ఇటీవల మావోయిస్టు కదలికల నేపథ్యంలో మహబూబాబాద్ ఎస్పీ ఐపీఎస్ అధికారి శరత్‌చంద్ర పవార్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన కొత్తగూడ, గంగారం పోలీస్ స్టేషన్లను ఆదివారం సందర్శించి తగు సూచనలను సిబ్బందికి సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన గంగారం మండలంలోని మర్రిగూడెం, కామారం గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడుతూ మావోయిస్టులకు ప్రజలు ఎవ్వరు కూడా సహకరించవద్దని, వారికి ఎలాంటి ఆశ్రయం కల్పించకూడదని, మావోయిస్టులను గ్రామాల్లోనికి రానీయవద్దని, మావోయిస్టు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించి సహకరించవల్సిందిగా కోరారు. మావోయిస్టు సమాచారం అందించిన వారికి తగిన పారితోషకంతో పాటు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయిని తెలిపారు. అదేవిధంగా గ్రామస్తులను స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించడానికి మావంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఆయన వెంట కొత్తగూడ ఎస్సై నగేష్, గంగారం ఎస్సై ఉపేందర్ సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.





# తెలంగాణ ఉద్యమంలో కళాకారుల సేవలు మరువలేనివి

## కళాకారులకు గుర్తించింది సీఎం కేసీఆర్ మాత్రమే.. జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఎర్రబెల్లి





**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:**

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటంలో కళాకారుల సేవలు మరువలేనివని, కళాకారుల ఆటపాట లేకుండా ఈ రాష్ట్రసాధను ఊహించుకోలేమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ కళాకారులను గురించారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సుమారు 500మంది కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారన్నారు. కళాకారుల కోసం తెలంగాణ సాంస్కృతిక సారథి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటి అభినందించారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# జాతీయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయుడు

**గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త**

మండలంలోని తాళ్లపాటితండా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సోమరవి బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో అందించే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈమేరకు హైదరాబాద్‌లోని బిఎస్ఎ జాతీయ కార్యాలయంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ నుండి సోమ రవి తన ఎంపిక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి సంవత్సరం అందజేసే జాతీయ అవార్డులకు సంబంధించి 2022 అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా డాక్టర్ రాధాకృష్ణన్ బెస్ట్ టీచర్ అవార్డు కొరకు తనను ఎంపిక చేసారని, నవంబర్ 13న ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో తనకు ఈ అవార్డు ప్రధానం చేయనున్నారని ఆయన తెలిపారు.



# పంట పొలాలను ఆన్‌లైన్ చేసుకోవాలి

## రైతులు ఈకేవైసీ నమోదు చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయాధికారి బి. ఛత్రునాయక్



**కురవి, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

రైతులు తాము వేసిన పంటల వరి, పత్తి, ఇతర పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి. ఛత్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కురవి గ్రామ శివారు తుల్స్య తండాలో పత్తి పంటను క్షేత్ర పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట వివరాలను ఈ నెల 31 లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని, ఒకవేళ రైతులు ఇంకా ఈకేవైసీ చేసుకోకపోతే త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మంజుఖాన్, ఏఈవో పున్నమి, రైతులు దేవా, బాలకిషన్, మాలు, చిన్న, విజయ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో నిర్లక్ష్యం వల్ల రైతులకు శాపంగా మారింది..

## లబోదిబోమంటున్న అన్నదాతలు

## మండల సభలో ఎమ్మెల్యే హెచ్చరించిన మరమ్మత్తులకు నోచుకోని వైనం





**రేగొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త**

ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు శాపంగా మారిందని రైతాంగం లబోదిబోమంటూ ట్రాన్స్‌కో అధికారులను వేడుకుంటున్నారు. గత 20రోజుల క్రితం కురిసిన వర్షాలకు విద్యుత్ స్థంబాలు నేలమట్టం కావడం వల్ల అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోలేదని, దీని వల్ల రైతులు ఎన్నో వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని మిర్చి నారులను పోసుకోవడం జరిగింది. విద్యుత్ స్థంభాల మరమ్మత్తులు చేయలేని పరిస్థితిలో ఉండడం వల్ల నీరు పట్టే పరిస్థితిలో ఉండటం వల్ల నీరు పట్టే పరిస్థితి లేదని దీని వల్ల మిర్చి నారు ఎండిపోతుందని రైతాంగం లబోదిబోమంటున్నారు. ఈవిషయంపై ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోలేదని మండలంలోని వివిధ గ్రామాలలో ఇదే పరిస్థితి ఎదురవుతుందని రైతులు మొరపెట్టుకుంటున్న కానీ ఎక్కడ వేసిన గొంగిడి అక్కడే అన్నట్టుగా విద్యుత్ అధికారులు వ్యవహరించడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. మరమ్మత్తుల కోసం విద్యుత్ అధికారులకు కాసులు ఇస్తేనే మరమ్మతులు చేపడుతామని పలు గ్రామాలలో రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈవిషయాన్ని 'ప్రభాతవార్త' దృష్టికి రావడం వల్ల స్పందించి ట్రాన్స్‌కో ఏఈతో మాట్లాడగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే నేటమట్టమైనటువంటి స్థంభాల మరమ్మత్తులను చేపట్టాలని రైతులు వేడుకుంటున్నారు. లేనియెడల సబ్‌స్టేషన్‌ల ముందు రైతులం ధర్నా చేయవలసిన పరిస్థితి తీసుకురావద్దని మొరపెట్టుకుంటున్నారు.

**కాసులు ఇస్తేనే పనులు చేపడుతామని అధికారుల హెచ్చరికలు**

**నిజాంపల్లి గ్రామ రైతు**

గత 20రోజుల క్రితం కురిసినటువంటి వర్షాలకు విద్యుత్ స్థంబాలు వ్యవసాయ బావుల దగ్గర ఉన్నటువంటి విద్యుత్ స్థంబాలు నేలమట్టం కావడం వల్ల మిర్చినారు పోసుకున్నటువంటి రైతులు నీరు పెట్టేటువంటి పరిస్థితి లేక మిర్చి నారుమడులు ఎండిపోతున్నాయని, ఈవిషయంపై విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న కానీ కాసులు ఇస్తేనే పనులు చేస్తామని విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం వల్ల దిక్కు తోచని స్థితిలో రైతాంగం ఉండడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల పట్ల నిర్లక్ష్య పూరితంగా ఉన్న ట్రాన్స్‌కో అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అన్నదాతల విద్యుత్ సమస్యను పరిష్కారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఈటలకు మెపా పరామర్శ

**నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**

మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మృతిచెందగా మెపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లయ్య చిత్రపటం వద్ద నివాళ్లర్పించారు. ఈటల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షులు డా.కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి పులిదేవందర్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ మల్లయ్య మరణం బాధాకరమని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ బంధువులు ఇక నుంచి ముదిరాజ్‌ల ఐక్యత కోసం ఏ కార్యక్రమాలు జరిగిన విధజూ పాల్గొని తమ గళాన్ని వినిపించే ఐక్యత చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో పాటు మెపా ఫౌండర్స్ గండ్రా చంద్రశేఖర్, కట్ల శ్రీనివాస్, రేగుల మొగిళి, అల్లం వేణు మాధవ్, బోనాల రమేష్,బయ్య, అశోక్, బాల బోయిన రమాదేవి, బుర్రి సంపత్, రవీందర్‌పల్లి సునిల్ కుమార్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.



# రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నపూజ

**జనగామ కల్చరల్, ఆగస్టు28, ప్రభాతవార్త:**

శ్రావణమాస వేడుకలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో భాగంగా స్వామివారికి అన్నపూజ నిర్వహించి భక్తులకు ప్రత్యేక అలంకరణగా దర్శనమిచ్చారు.

